నవంబర్ 2005  Rs. 12 /-

చందమామ

జీ-మేన్
సాహసకృత్యాలను
ఈ సంచికలో చదవండి
G-man

దీపావళి
శుభాకాంక్షలు

మీ కోసమే సృష్టించిన సెలవరోజు



ఎక్కడ...



ఎంచుకోండి మీరు.
ఏర్పాటు చేస్తాము మేము





మీరు గమ్యం నిర్ణయించుకోండి, మేము మిమ్మల్ని అక్కడకి తీసుకు వెళ్తాము... మీరు చేయవలసినది అలసట తీర్చుకోవడం, ఉల్లాసంగా గడపడం, ఆనందించడం.

ఆనందం కలిగించే, మనసుని వికసింపచేసే, మంత్రముగ్ధుల్ని చేసే, ఉల్లాసపరచే తమిళనాడు. ప్రతి ఒక్కరికే కావలసినది ఏదో అందిస్తుంది తమిళనాడు. వారి మనోభావాలకు తగినట్లు. విభిన్నమైన అభిరుచులకు మరియు బడ్జెట్‌లకు సరిపోయేటట్లు TTDC రూపొందించిన పర్యటనలతో ఆ ఆనందానుభూతి స్వంతం చేసుకోండి. రెయిల్-కమ్-రోడ్ పర్యటనలు, గమ్యపు ప్యాకేజి పర్యటనలు, యాత్రా పర్యటనలు మరియు పర్వత కేంద్రాల పర్యటనలు. ఈ పర్యటనలన్నిటికి సౌకర్యంగా వుండే ప్రయాణం, అద్భుతమైన వసతి, మేటి రుచుల సాటిలేని ఆహారం మరియు గైడ్లు. అందుకే, ఆ సమగ్రమైన సెలవరోజులు గడపడానికి మీరు ముందుగా బుక్‌చేసుకోండి మరియు **ఆనందించండి!**

సమగ్రమైన సెలవ రోజు. మీరేమంటారు?

ప్యాకేజి పర్యటనలు	
మహాబలిపురం పర్యటన	(1 రోజు)
తిరుపతి పర్యటన	(1 రోజు)
నవగ్రహ పర్యటన	(3 రోజులు)
ఆరువడై వీడు పర్యటన	(4 రోజులు)
దక్షిణ భారతదేశ పర్యటన	(6 రోజులు)
మూకాంబిక పర్యటన	(7 రోజులు)
గోవా-మంత్రాలయం-పుట్టపర్తి పర్యటన	(8 రోజులు)
తమిళనాడు పర్యటన	(8 రోజులు)

రెయిల్ కమ్ రోడ్ పర్యటనలు				
ఢిల్లీ	-	చెన్నై	-	ఢిల్లీ
ముంబాయి	-	చెన్నై	-	ముంబాయి
కొలకట్టా	-	చెన్నై	-	కొలకట్టా
అహమ్మదాబాదు	-	చెన్నై	-	అహమ్మదాబాదు
లక్నో	-	చెన్నై	-	లక్నో
జైపూర్	-	చెన్నై	-	జైపూర్
హైదరాబాదు	-	చెన్నై	-	హైదరాబాదు

DIPR/1456/DIS/2005



TTDC వారి ఏ మాత్రము అసౌకర్యం వుండని ప్యాకేజి పర్యటనలు వివరాలకోసం సంప్రదించండి:
తమిళనాడు టూరిజమ్, ఫోన్: +91-44-25383333/4444, 25389857
ఫ్యాక్స్: +91-44-25361385 (చెన్నై, ఇండియా).
ఇ-మెయిల్: ttdc@vsnl.com **www.tamilnadutourism.org**

TTDC హోటళ్లు మరియు ప్యాకేజి పర్యటనలు ఆన్‌లైన్ మీద బుక్ చేసుకోవచ్చు **www.ttdconline.com!**



ఉల్లాసం ఉప్పొంగే
దీపావళి మీ కోసం

rubecon

దక్షిణ భారత సంప్రదాయ పట్టువస్త్రాలపై ఉత్తరభారత హస్తకళా విన్యాసాలు!

అనేక శతాబ్దాలుగా ప్రత్యేకతతో విరాజిల్లుతూన్న ఉత్తర భారత పట్టు ఎంబ్రాయిడరీ హస్తకళా నైపుణ్యాన్ని ఇప్పుడు పట్టు చుడిదార్‌తో మేళవించి మీ కోసం పోతీస్ అందిస్తోంది. వస్త్రకళాపట్టు – ఇది ఉత్తర, దక్షిణాలు పట్టులో సంగమమయ్యే ఓ అద్భుత సృష్టి. మీ దీపావళిని మరింత శోభాయమానంగా చేయడానికి జర్దోసి, కుందన్, ఆరి, కాంతా, కసూటి, ముఖేష్, బాదూలా, కాశ్మీర్, కచ్ మరియు లక్షోవి అందాల విన్యాసాలు.

రండి, ఈ దీపావళిని శోభాయమానం చేసుకోండి!

Vastra kala Pattu

North weds South on silk





POTHYS

Aalayam of Silks

Panagal Park, T. Nagar, Chennai - 600 017. Ph: 2431 0901 www.pothys.com e-mail: info@pothys.com



చందమామ సంపుటి: 58 నవంబర్ 2005 సంచిక: 11



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

ప్రకృతి పట్ల మన వైఖరిలో మార్పు

ప్రక తికి అభివృద్ధి చెందిన దేశాలు , చెంది తూ న్న దేశాలు అనే విచ ^త ఉండదని చెబుతారు. ప్రిక తి విజ ంభించి వి లయ తాండవం చేస్తే ఎవరైనా సిరే వి లవిలలాడక తప్పదు . ఇటీవల అమె రికా తీరాన్ని కత్రినా ^పెను తు ఫాను తాకినప్పుడు -అభివ ద్ధి చెందిన ఆ దేశ ప్రిజలను ము ంద గానే హెచ్చరించినప్పటికీ, ప్రిక తి సి ష్టించిన బీభత్సాన్ని ఏమా త్రం ఎదు ర్కోలేక పోయా రు . అపార ప్రాణనష్టం వాటిల్లింది.

కత్రినా త్ర ఫాను అనంతరం-ప్రాణాలతో బయ టపడినవారికి అక్కడి భారతీయ శిక్కుసోదర లు సాయ ం అందించార . సాము హిక వంటశాలలు ఏర్పరచి, ఆకలి దప్పులతో అలమ టిస్తూ న్న వారికి వేడివేడి ఆహార పానీయా లు అందించార . ఆపద సిమ యం లో అంతకు మి ంచిన ఉపికారం ఏము ంటు ంది? అంద కయ్యే న ల ^ల డాలర్ల ఖర్చును వాళ్ళే భరించడం విశేషిం. ఆపద్బాంధవుల్లా ఆదు కున్న శిక్కుసోదరు ల ఔదార్యాన్ని అందరూ అభినందించార . ఇది భారతీయు లందరూ గర్వించతగ్గ వి షయ ం.

ఈ సిందర్భంగా ము నం ము రో విషియ ం గు ర్తుంచు కోవాలి. ప్రిక తి సిమ తౌల్యానికి భంగం కలిగించే విధంగా మ ను షు లు ప్రివర్తిస్తే ప్రిక తి ప్రితిస్పందన ప్రిమా దకరంగా ఉంటు ంది. ప్రిక తి పిట్ల ము న వైఖరిలో మా ర్పు రావాలి. ము న చర్యలు ప్రిక తి సిమ తౌల్యానికి హానికలిగించే వినాశకర శక్తిగా రూ పొందాల్సకము ందే వాటిని అరికట్టాలి. ప్రిక తితో సిమ న్వయ ం ద్వారా, భూ మి ని కాంతివంతం చేసినప్పుడే చీకటి శక్తులు ము టు మా యం కాగలవన్న సిత్యాన్ని దీపావళి సిమ య ంలో గు ర్తు చేసు కుందాం.

సంపాదకుడు : **విశ్వం**


Visit us at : http://www.chandamama.org







ప్రపంచంలోకెల్లా చాలా పాత శుద్ధీకరణ కేంద్రం



వీణ తరగతిలో పెట్రోలు చరిత్ర గురించి వివరిస్తున్న శ్రీ దాస్, "ఇప్పుడు ప్రపంచంలోనే చాలా పాత శుద్ధీకరణ కేంద్రం గురించి చెబుతాను. అది మనదేశంలోనే ఉంది!" అన్నాడు.

"నిజంగానా? ఎక్కడున్నది అంకుల్?" అన్నారు పిల్లలందరూ ముక్తకంఠంతో.

"ఇండియన ఆయిల కార్పొరేషన, అస్సాం ఆయిల డివిజన ప్రధాన కేంద్రమైన డిగ్బాయ్‌లో ఉంది. డిగ్బాయ్‌కి సంబంధించి రెండు విలక్షణమైన అంశాలను గొప్పగా చెప్పుకోవచ్చు. 100 సంవత్సరాల నాటి చమురుబావులు ఇక్కడ ఉన్నాయి. ప్రపంచంలోకెల్లా పనిచేస్తున్న అతి ప్రాచీనమైన శుద్ధీకరణ కేంద్రం కూడా ఇక్కడే ఉన్నది."

"అక్కడ మొదట చమురు ఎలా కనుగొనబడింది, అంకుల్?" అని అడిగారు పిల్లలు ఆత్రతగా.

"1867వ సం.లో డిగ్బాయ్ సమీప ప్రాంతంలో కార్మికులు రైలుపట్టాలు వేస్తున్నారు. వన్యమృగాలు, పాములు, కీటకాలు మాత్రమే తిరుగాడే చిత్తడినేలతో ఉన్న అడవిప్రదేశంలో రాత్రుల్లో కూడా పనిచేయవలసి వచ్చింది. ఒకనాడు దుంగలను ఎత్తుతూన్న ఏనుగు నడిచి దాని పాదముద్రలు ఏర్పడిన చోట ఏదో చమురు ఉండడం కార్మికులు గమనించారు. వాళ్ళు ఆత్రతతో ఏనుగు పాదముద్రలను అనుసరించి వెళ్ళి చూడగా ఒకచోట నేల ఉపరితలంలోనే చమురు పెల్లుబుకుతూ ఉండడం గమనించారు. దానిని మొదట చూసిన ఆంగ్లేయుడు, పట్టరాని ఉత్సాహంతో, "డిగ్, బాయ్, డిగ్!" (తవ్వు, బాబూ తవ్వు!) అని కేకపెట్టాడు. అలావచ్చిన డిగ్బాయ్ అనే పేరు అచిరకాలంలోనే ప్రపంచ పెట్రోలియం పరిశ్రమ చిత్రపటంలో స్థానం సంపాదించింది."

"ఆహా! ఆసక్తికరంగా ఉంది!"

"గత వంద సంవత్సరాలుగా డిగ్బాయ్, అతి ప్రాచీన శుద్ధీకరణ కేంద్రంగానే కాకుండా, సాంకేతికంగా మరే ఆధునిక శుద్ధీకరణ కేంద్రంతోనూ సరిపోల్చదగినదిగా కూడా ఉంటోంది."



ఎవరిని అడగాలి?

సూర్యం, చంద్రం బాల్యస్నేహితులు. ఇద్దరూ ధర్మవరంలోని జ్ఞానానంద విద్యాలయంలో చదువుకున్నారు. సూర్యం ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాడు. చంద్రం అదే ఊళ్ళోని జమీందారు దివాణంలో ఉన్నతాధికారిగా ఉద్యోగం చేస్తున్నాడు.

ఇద్దరూ మంచి స్నేహితులే గాని, ఒక విషయంలో మాత్రం భిన్న ధృవాలుగా ఉండేవారు. సూర్యం ఏ విషయంలోనైనా నలుగురితో చర్చించిగాని, ఒక నిర్ణయానికి వచ్చేవాడు కాదు. ఒకవేళ తనే స్వయంగా ఒక నిర్ణయం తీసుకున్నా, ఆ విషయం సరైనదే అని ఎదుటివారు ఒప్పుకుంటే తప్ప అతనికి తృప్తి మూడేది కాదు. అయితే, చంద్రం ఏ విషయాన్నయినా ఒకటికి నాలుగుసార్లు తనే బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చేవాడు. ఆ తరవాత ఎవరు ఏం చెప్పినా, చివరకు తప్పు పట్టినా ఒప్పుకునేవాడు కాదు. ఒక విషయాన్ని పదిమందితో చర్చించడం వల్ల గందరగోళం తప్ప, పెద్ద ప్రయోజనం ఒరగదని అతడి దృఢవిశ్వాసం.

ఇద్దరు స్నేహితులూ కనీసం వారానికి ఒక్కసారయినా కలుసుకునేవారు. ప్రతి శనివారం సాయంకాలం ఊరికి ఉత్తరంగా ఉన్న చిన్న కొండపై వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయానికివెళ్ళి వచ్చేవారు. కొండ దిగుతూ ఆ వారంలో జరిగిన విశేషాలు, మంచిచెడ్డలు మాట్లాడుకోవడం వాళ్ళ అలవాటు.

అలా ఒక శనివారం మిత్రులిద్దరూ స్వామి దర్శనం కోసం కొండ మెట్లెక్కుతూండగా ఎదురుపడ్డ ఒక పెద్దమనిషి, "ఆలయం తలుపులు మూసేశారు. పూజారి లేరు," అని చెబుతూ కిందికి దిగి వెళ్ళాడు.

"అరరె, ఇంత దూరం వచ్చి వృథా అయిపోయిందే," అంటూ కంగారుపడసాగాడు సూర్యం.

"ఎవరో చెప్పిన మాటవిని అలా బెంబేలు పడతావెందుకు?" అన్నాడు చంద్రం.

"ఇంకెవరినైనా అడుగుదాం," అంటూ ఎదురు పడ్డ ఇంకో వ్యక్తిని ఆపి, "ఆలయం తలుపులు తెరిచి ఉన్నాయా?" అని అడిగాడు సూర్యం.

"తెలియదు బాబూ," అంటూ వెళ్ళిపోయాడా వ్యక్తి. "ఇంతదూరం రానే వచ్చాం. వెళ్ళి చూస్తే సరిపోతుంది కదా? వచ్చేపోయే వాళ్ళను ఆరా తీయడం దేనికి?" అంటూ ముందుకు వెళ్ళాడు చంద్రం.

తీరా అక్కడికి వెళ్ళి చూస్తే, ఆలయం తలుపులు తెరిచే ఉన్నాయి. స్వామి దర్శనం చేసుకుని వెలుపలికి వచ్చారు మిత్రులు. "చూశావా సూర్యం? ఎవరో, ఎందుకు చెప్పాడో ఏమో. గుడి తలుపులు తెరిచే ఉన్నాయికదా. అందుకే ఎదుటివాళ్ళు చెప్పేవన్నీ గుడ్డిగా నమ్మకూడదు. సొంతబుద్ధితో ఆలోచించాలి. అంతేకాదు; ఎవరిని అడగాలి? ఎవరిని అడగకూడదు అన్న విషయంలోనూ జాగ్రత్త వహించాలి," అన్నాడు చంద్రం.

అంతలో మెట్లపై కూర్చున్న బిచ్చగాడొకడు, "ధర్మం చేయండి, బాబూ," అన్నాడు.

సూర్యం భిక్షాపాత్రలో పావలా వేశాడు. దాన్ని చూసిన బిచ్చగాడు, "ధర్మప్రభు మీరు లోగడ రూపాయి వేసేవారు. ఇప్పుడు పావలా వేశారేమిటి?" అన్నాడు.

"అప్పుడు, ఆ రోజుల్లో నాకు పెళ్ళికాలేదు. ఒంటరివాణ్ణి. ఖర్చులేమీ లేక రూపాయి వేసేవాణ్ణి. పెళ్ళయ్యాక ఇంటి బాధ్యతలు పెరిగాయి. అందువల్ల అర్ధరూపాయి వేసేవాణ్ణి. ఇప్పుడేమో పిల్లలు చదువుకుంటున్నారు. రేపువాళ్ళకు పెళ్ళిళ్ళు అవీ చేయాలి కదా? అందుకనే పావలా వేస్తున్నాను. నా నిర్ణయం సరైనదే కదా?" అని అడిగాడు సూర్యం బిచ్చగాణ్ణి.

"అంటే, నాకు చెందవలసిన డబ్బుతోనే మీ పిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలనుకుంటున్నారా బాబూ?" అన్నాడు బిచ్చగాడు.

ఆ మాటకు సూర్యం నిర్ఘాంతపోయాడు.

"చూశావా సూర్యం! ఏదైనా అభిప్రాయం అడగాలన్నా అర్హతున్నవారినే అడగాలి. లేకుంటే ఇలాంటి వ్యాఖ్యలు వినక తప్పదు," అన్నాడు చంద్రం విరగబడి నవ్వుతూ.





కుచ్చుటోపీ మంత్రగాడు!

వనవూలి అనే వైద్యుడి దగ్గర, ప్రితాపిుడనే య్రు వకుడ్రు పిని చేస్తూండేవాడ్రు. వుందులు నూరడం, వ్రూలికల కషాయం తీయుడం, వూత్రలు చేయుడంలాంటి పినులతో, వాడికి ప్రితి రోజూ చేతినిండా పినిమాడేది.

ఆ ఊళ్ళోనే వుంత్రన్న అనే వ ద్ధుడ్రు న్నాడ్రు. ఆయున గ్రావు దేవతను ఉపాసిన చేసీ, కొన్ని శక్తులు సింపాదించాడ్రు. వనవూలికి అంతు పిట్టని గాలి, ధూళి వంటి జబ్బులను మంత్రం వేసీ, తాయెత్తులు కట్టీ నుయం చేసు వాడాయున. అలాగని వనవూలికీ, వుంత్రన్నకూ పోటీ ఏవీ లేదు. ఇద్దరూ ఊరి వారికిుపవలందిస్తున్నారు.

ప్రితాపిుడికి, వుంత్రన్న దగ్గర పినిచేయూలని మాది. వాడికి వుంత్రతంత్రాలు నేర్చుకోవాలని వుహాసిరదా. అలా ఒకనాడు తన దగ్గరకు వచ్చి కోరికను వెలిబుచ్చిన ప్రితాపిుడితో వుంత్రన్న, "నేను నేర్చిన వుంత్ర తంత్రాలు వైద్యానికి సింబంధించినవి. అంధ్ర కని వాటిని వైద్యవిద్య నేర్చుకున్నాకనే నీకు నేర్పగలను," అని పిరాుశాడ్రు.

ఇలావుండగా, ఒకసారి వుంత్రన్నకు అనారోగ్యం చేసి, వైద్యం కోసం వనమాలి వద్దను వచ్చాడ్రు. వనవూలి ఆయునను పిరీ॰ించాక, "బాగా వుసిలివాడివయ్యూ ్యమూఇక నీమూ ఎక్కువగా విశ్రాంతి తీసి కోవాలి. ఈరోజుకు వూత్రం వుందిస్తున్నాను. అది ఎలా పిని చేసిందీ చూసీ రేపిుు శ్ళీ వుందు వూరుస్తాను," అన్నాడ్రు.

"నాకు ఇల్లు కదలాలంటే కష్టంగావుంది. రేపటి మందు ఎవరిచేతనైనా ఇంటికి పంపగలవా?" అన్నాడ్రు వుంత్రన్న.

వనవూలి సిరేనన్నాడ్రు. వుర్నాడ్రు ప్రితాపిుడికి వుందు లిచ్చి వుంత్రన్న ఇంటికి పింపాడ్రు. వుంత్రన్న వాణ్ణి చూస్తూనే, "రాత్రి కలలో నాకు గ్రావు దేవత కనిపించి,నాకు అవసాన కాలం వచ్చిందనీ, ఏ వుందులూ పినిచేయువనీ చెప్పింది. నా మంత్ర విద్యలు నాతోనే

"వసుంధర"



మూడిపోతే, నాకు ఆత్మశాంతి ఉండదు!" అని బాధపడ్డాడు.

ప్రతాపుడు వెంటనే, "ఈ సరికి నాకు ఎంతో కొంత వైద్యవిద్య వచ్చేవుంటుంది. నాకు మంత్రాలు నేర్పితే, నీకు ఆత్మశాంతి కలగవచ్చు," అన్నాడు ఆశగా.

మంత్రతన్న వాడికేసి ఒకసారి తేరిపార చూసి, మంచం పక్కన చిన్న బల్లమీదున్న పెట్టెలోంచి, జలతారుతో అందంగా కుట్టిఉన్న ఒక టోపీని వాడికిచ్చి, "దీన్ని తలపైపెట్టుకో. చనిపోయాక కొంతకాలం నేను దీన్ని ఆవహించుకుని ఉంటాను. దీన్ని నీవు ఎవరి తలమీద పెడితే వారికి ఆరోజు కలిగే లాభం నేను, నీకు చెవిలో చెప్పగలను. అయితే, రోజుకు ఒక్కసారి మాత్రమే దీనిని ఉపయోగించాలి," అన్నాడు.

ప్రతాపుడది విని ఎంతో పొంగిపోయాడు. వాడు టోపీని తలమీద పెట్టుకుని వనమాలి వద్దకు వెళ్ళి, మంత్రతన్నకు అవసానదశ వచ్చినట్లు చెప్పాడు. టోపీ విషయం దాచాడు.

ఆ రాత్రికే మంత్రతన్న చనిపోయాడు. ఊరివారంతా పూనుకుని ఆయన దహన సంస్కారం జరిపించారు. ఆ తర్వాత ప్రతాపుడి తలమీది టోపీలో ఏదో చలనం కలిగింది. వాడి చెవిలో, "నేను నీ టోపీని ఆవహించాను. నీవిక దీన్ని ఉపయోగించుకోవచ్చు!" అన్న మంత్రతన్న మాటలు వినిపించాయి.

ప్రతాపుడు అప్పటికప్పుడు వనమాలి వద్ద పని మానేసి వేరే ఊరు చేరుకున్నాడు. అక్కడ ఒక వీధి వెంట వెళుతూండగా, "ఎదురుగా వస్తున్న నీలంచొక్కా ఆసామీ షావుకారు నారయ్య. ఆయనకు జోస్యం చెప్పు," అన్న మాటలు చెవిలో వినిపించాయి.

ఇంతలో నీలంచొక్కా ఆసామీ వాణ్ణి సమీపించాడు. ప్రతాపుడాయనతో, "షావుకారు నారయ్య అని, నా టోపీ చెబుతున్నది. ఈ రోజు అనుకోని లాభం ఎదురు చూస్తున్నది. నా టోపీని మీరు పెట్టుకుంటే, అదేమిటో చెప్పగలను. అందుకు ఫలంగా మీరు నాకు రెండు వందల వరహాలు ఇచ్చుకోవాలి!" అన్నాడు.

తన పేరు సరిగ్గా చెప్పగలిగిన ప్రతాపుడి జోస్యం మీద నారయ్యలో కుతూహలం పుట్టి, సరేనన్నాడు. ప్రతాపుడాయన తలమీద టోపీ పెట్టగానే, "ఈయన వద్ద భూషయ్య అనే వాడు రెండేళ్ళ క్రితం వెయ్యి వరహాలు అప్పుతీసుకున్నాడు. ఆ మొండి బాకీ ఇవ్వాళ

వపిూ లవతు ంది!'' అన్న వూ టలు ప్రితాపిుడి చెవిలో వినిపించాయి.

ప్రతాపుడు, నారయ్యకు సంగతి చెప్పి, తన టోపె తీసు కున్నాడు. ఇద్దరూ భూ షియ్య ఇంటికి వెళ్ళారు. ఆయన గుమ్మంలోనే నారయ్యను ఆప్యాయంగా పిలకరించి, ''నేనే నీ ఇంటికి బయ ల్దేరబోతు న్నాను. ఇదిగో, వడ్డీతో సహా నీ బాకీకి మరి రెండు వందల వరహాలు అదనంగా చేర్చి ఇస్తున్నాను,'' అంటూ డబ్బు ఇచ్చాడు.

నారయ్య, ప్రితాపిుడు కోరిన డబ్బిచ్చి, వాడికి విందు చేశాడు. ఇది తెలిసీ చాలా వుంది వాడిదగ్గరకు రాసాగారు, రోజుకొకరికి వూత్రవే ప్రితాపిుడు కుచ్చుటోపె పేట్టేవాడు. వాడి జోస్యం వల్ల కొందరికి ఆస్తి కలిసింది. కొందరికి నిధు లు దొరికాయి. చాలా వుందికి వ్యాపార ప్రయోజనాలు కలిగాయి.

కొద్ది కాలంలోనే ప్రితాపిుడు ధనవంతు డయ్యాడు. అలా ఒక ఏడాది గడిచాక ప్రితా పుడిచెవిలో, ''నా కారణంగా ఎందరికో వుంచి జరిగింది. నా ఆత్మకిప్పుడు శాంతి లభించింది. నేనిక ఆ కుచ్చుటోపి వదిలి వెళుతున్నాను!'' అన్న వుంత్రన్న వూటలు వినిపించాయి.

ఆప్పటి నుంచీ కుచ్చుటోపెలోంచి వుంత్రన్న వూటలు వినపిడడం వూనేశాయి. ఇక తన జోస్యం ఫలించదని వాడు వచ్చిన వాళ్ళకు చెప్పిపిరుుయ సాగాడు.

అయితే, వాడి జోస్యంతో లాభపిడాలని వచ్చిన కొందరు, వాడి వీుద దుష్ప్రచారం మొదలు పెట్టారు. ఎదుటి వాళ్ళకు లాభం కలిగించగల వుంత్రశక్తి ఉన్నప్పిటికీ, వాళ్ళు



బాగుపడుతూంటే చూడలేక, వాడెవరికీ సాయ పిడడం లేదని పిుకారు లేవదీశారు.

ఈ పిుకారు అలా అలా ఆ దేశపిురాజువ చేరింది. ఆయన ప్రితాపిుణ్ణి పిలిపించి, వాస్తవం ఏవిుటని నిలదీశాడు. ప్రితాపిుడాయన కు వుంత్రన్న విషియం చెప్పకుండా, ''ప్రిభూ! నాకొక కుచ్చుటోపె దొరికింది. దాని వుహిమతో చాలాకాలం జోస్యం చెప్పాను. ఇప్పుడు దాని వ్రహివు పోయింది,'' అన్నాడు.

రాజుకు వాడి వూటలు నవుృశక్యంగా తోచ లేదు. ఆయన తీవ్రస్వరంతో, ''నీ టోపెకి వుహివు ఎలా వచ్చిందో, ఆ వచ్చిన వుహిమ ఎలా పోయిందో చెప్పిడం లేదు; దాస్తున్నావు'' అని దాపిుతున్న వుంత్రులను దూరంగా పోవుృని, రహిస్యం చెబుతున్నట్టుగా ప్రతాపు డితో, ''నేను చక్రవర్తిగారి కడగొట్టుకుమార్తె

విద్యుల్లతను వివాహమాడాలని నిశ్చయించుకున్నాను. అయితే, ఆ సంగతి దూత ద్వారా కబురంపడం ప్రమాదానికి దారితీస్తుందని మంత్రులంటున్నారు. ఏమైనా ఆయన చక్రవర్తి గదా! అందువల్ల, నేనిప్పుడొక సరికొత్త నిర్ణయం తీసుకున్నాను. అదేమంటే – చక్రవర్తి మీదికి దండెత్తి వెళ్ళి, బాహాబాహీ యుద్ధంలో ఆయన్ను జయించి విద్యుల్లతను చేబట్టాలని! అందుకు ఈ ఖడ్గం తగు శక్తివంతమైనదేనా?'' అంటూ కత్తి పైకెత్తాడు.

రాజు మాటలు ప్రతాపుడికి దడపుట్టించినా చేసేదిలేక వాడు కుచ్చుటోపీని వణుకుతున్న చేతులతో ఆయన తలపైపెట్టాడు. ఆ మరుక్షణం రాజు చెయ్యి నిలువునా జలదరించి, కత్తి జారికింద పడింది. ఆయన సింహాసనంలో ఒక పక్కకు వరిగి పడుతూ, ''ఓరీ, మంత్రగాడా! నన్నేం చేశావురా?'' అంటూ అరిచాడు.

ప్రతాపుడు తెల్లబోయి నిలువెల్లా వణుకుతున్నంతలో, వాడి చెవిలో, ''భయపడకు! సమర్థులు కానివాళ్ళకు మహిమలు వస్తే ఇలా జరుగుతుందని, నాకు తెలుసు. అందుకే, నేనింకా నీ టోపీని ఆవహించుకునేవున్నాను. జరిగేది మాత్రమే చెప్పే టోపీని పొగరుకొద్దీ రాజు శాసించబోయాడు, శాపం తగిలింది. ఇప్పుడింకా రాజుకు చక్రవర్తి కుమార్తెను పరిణయమాడాలనే గొంతెమ్మకోర్కె వుందా లేక చచ్చుపడిన చేతికి తిరిగి శక్తి కలిగేలా చేసుకోవాలనుందా, అడుగు! కోరుకుంటే, టోపీ మహిమ వల్ల చెయ్యి మామూలుగా అవుతుంది,'' అన్నాడు మంత్రన్న.

ప్రతాపుడు, రాజుకు మంత్రన్న చెప్పింది వినిపించాడు. అప్పుడు రాజు, ''నాకు విద్యుల్లతా వద్దు; చంపకలతా వద్దు. నాకు కత్తిపట్టగల చెయ్యి కావాలి?'' అన్నాడు.

ఆ వెంటనే రాజుకు చెయ్యి స్వాధీనంలోకి వచ్చింది. ఆయన కిందపడిన కత్తిని చేతిలోకి తీసుకుంటూ, ప్రతాపుడితో, ''కుచ్చుటోపీ మంత్రగాడా! నీ కారణంగా నేనొక మంచి గుణపాఠం నేర్చుకున్నాను, శక్తిసామర్థ్యాలున్నవాడు అత్యాశకు పోడు; అవి లేనివాడి అత్యాశ పగటికలలాంటిది,'' అని ప్రతాపుణ్ణి కానుకలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలు చెప్పాడు.





రాకాసిలోయ


3

[కేశవుడి ఆలవుందలోకి వచ్చిన వింతజంతువు మహేంద్రపుర సేనానినీ వెంటవున్న భటుల్లో ఒకణ్ణీ చంపింది. బతికి బయటపడిన రెండో భటుడు హడలిపోయి నగరానికి పారిపోయాడు. మంత్రికి ఆ సంగతి చెప్పాడు. దానిని గురించి నగరంలో రకరకాల పుకార్లు బయలుదేరినై. ఈ వార్తలన్నీ విన్న కేశవుడి ముసలి తండ్రి అరణ్యానికి వచ్చి కొడుకుతో ఆ సంగతులన్నీ చెప్పాడు. – తరవాత]

తండ్రి మాటలు వింటూనే కేశవుడు ఉలిక్కిపడ్డాడు. అతడు అంతదూరంలో మేస్తూవున్న వింతజంతువుకేసీ ఆశ్చర్యంగా చూస్తూ, "అయ్యా, ఇప్పుడు అంతా అర్థమైంది. రాత్రి నేను చెప్పిన వింతజంతువు ఇదే! దాని కొమ్ముకేసి చూడు, ఎంత నెత్తురు గడ్డకట్టివున్నదో!" అన్నాడు.

ముసలివాడు కొడుకుతో మాట్లాడే హడావుడిలో ఇంతవరకూ ఆ వింతజంతువుకేసీ చూడలేదు. ఇప్పుడు అతడి దృష్టి దాని మీద పడింది. అతడు నివ్వెరపోయాడు. కేశవుడు తండ్రిని దాని దగ్గిరకు తీసుకుపోయి, దాని కొమ్ముకేసీ వేలు చూపిస్తూ, "చూశావా, నెత్తురు! ముఖాన కూడా... ఇదుగో ఇక్కడా... ఇక్కడా... ఇవి నెత్తురు మరకలు!" అన్నాడు.

"అయితే నగరంలో పుట్టిన పుకారు అబద్ధం కాదు. ఇది సేనానాయకుణ్ణీ వెంటవున్న భటుణ్ణీ పొడిచి చంపింది. రాజభటులు అరణ్యానికి వస్తున్నారు, మృగరూపవేషంలోవున్న శత్రుదేశపు గూఢచారివని ఎవరో ఒక నీలివార్త వేశారు. భటుల వల్ల నీకు అపాయం తప్పదు," అన్నాడు ముసలివాడు నిస్పృహగా.



''ఇందులో నా నేరం ఏమీ లేదు. కానా నాయ్యకుడు కోరి కొరివితో తల గోక్కున్నాడు. ఈ వింతజంతువు మమ్మ బలవంతంగా వెడకు ఉచ్చువేసి పట్టుకుపోయాడు. బహుశా అది వాణ్ణి చంపి తిరిగి ఇక్కడికి పారిపోయి వచ్చినట్టుంది. కొమ్ము నుంచి ఓడుతున్న నెత్తురుతో అది తిరిగిరావటం చూస్తూనే, ఏదో ప్రమాదం జరిగిందనుకున్నాను,'' అన్నాడు కేశవుడు.

''సరే, తప్పు ఎవరిదైతేనేం? రాజభటులు వస్తువుసకు పట్టి తప్పదు. నువ్వు ఎటైనా పారిపో. ఇదుగో కత్తి, దీన్ని తీసుకో. నీ తాత చనిపోయినప్పటి నుంచీ ఇది గోడకు వేలాడుతున్నది. ఇదీ, నీ దగ్గరవున్న బాణాలూ, నీ ఆత్మరక్షణకు ఉపయోగిస్తవి. రాజభటులకు బందీగా చిక్కి అవమానం పాలయ్యేకన్న, అత్మరక్షణ చేసుకుంటూ అవసరమైతే ప్రాణాలు వదలటం ఉత్తమం!'' అన్నాడు తండ్రి.

కేశవుడు తండ్రి దగ్గర నుంచి కత్తి తీసుకుంటూ, ''నీ మాటేమిటి?'' అని అడిగాడు.

''నా మాటకేం? నా రక్షణ నేను చూసుకోగలను. కాకపోయినా ముసలివాణ్ణి, వెయ్యేళ్ళు బతకపోవటంలేదు గదా. నేనూ, రాజభటులకంట పడకుండా దాక్కుంటాను. ఆలమందను అరణ్యం మధ్యకు తరిమేస్తాను. అవి కూడా వాళ్ళ కంటపడకూడదు,'' అన్నాడు ముసలివాడు.

వాళ్ళిద్దరూ ఇలా మాట్లాడుకుంటూ ఉండగా, అరణ్యంలో ఎక్కడో గుర్రాలూ, మనుషులూ కదులుతున్న కలకలం వినబడింది. ముసలివాడు కొడుకుకేసి ఆదుర్దాగా చూశాడు. కేశవుడు చప్పున వింతజంతువు దగ్గరకు వెళ్ళి దాని జూలు పట్టుకుని, ''నేను రాజభటులచేత చిక్కకుండా పారిపోవాలంటే, దీని మీద ఎక్కి సవారీ చేయక తప్పదు. నా దగ్గర ఎందుకనో ఇది చాలా సాధుమూ ప్రవర్తిస్తున్నది,'' అంటూ ఎగిరి దానిమీద కూచున్నాడు.

వింతజంతువు కళ్ళు అదోలాగా మెరిసినై. ''ఊ, పరిగెత్తు. నీ ఇష్టం వచ్చిన ప్రదేశానికి నన్ను తీసుకుపో,'' అంటూ కేశవుడు దాని జూలు పట్టుకుని లాగి, మడమల్తో డొక్కలో గట్టిగా పొడిచాడు. అది తుఫాను వేగంతో కొండకేసి పరిగెత్తసాగింది.

వింతజంతు మహేగానికి కేశవుడు భయపడిపోయాడు. తను ఎక్కడ పట్టుతప్పి కొండ



రాళ్ళపై దపిడి తు నాతు నిఘ లైపోతానో అని అతడు కంగారు పిడసాగాడు. వింతజంతు మా పి ిలా ఒక రాతిపై ది నుంచి ఇంకొక రాతి పై దికి ఎగు రు తూ కేశమ్మణ్ణి కొండ శిఖరానికేసి తీసు కుపొసాగింది.

ఆ కొండ ప్రదేశపు ంతా వు హా భయు ంక రంగామన్నది. కొండపై ద పొదలూ, పేద్ద పేద్ద చెట్లూ, గుహలూ – వాటిపై ద కారాడు తూ తిరిగే చిరు తపులు లూ, ఎలు గు బంట్లూ, వు హా సిర్పాలూ –వీటిని చూ స్తూనే కేశవుడు తన ప్రాణాలపై ద ఆశ వదు లు కున్నాడు. ఈ క్రూరజంతు మల బారినబడి దిక్కులేని చావూ చచ్చేకన్న, బ్రహ్మామిత సైనికులకు చిక్కి కారా గారంలో వు రణించటం అతడికి సు ఖంగా ముడేటట్టు కనబడింది.

"ఈ వింతజంత్ర మన్ను మోసం చేసింది!" అను కున్నాడు కేశమడు. కాని, అంతలోనే అతడికి జంతువు మోసం చేయుట మేమిటూ అన్న సంశయు ం కలిగింది. తన తండ్రి చెప్పి నట్టు ఇదేమైనా మాయారక్కసేమో అనుకు న్నాడు కేశవుడు. ఏది ఏమైనా తను ఇప్పుడు చేయు గలిగిందేపై లేదు. వింతజంతు మా తనను ఎక్కడికి తీసు కుపోతే అక్కడికి వెళ్ళ వలసిందే. తన చేతిలోమన్న కత్తితో దాన్ని అప్పటికప్పుడు మెడనరికి చంపినా, తను క్రూరపు గాల వు ధ్య మూడిపోవలసి వస్తుంది. వాటిను ంచి ప్రాణాలతో బయు టపడటం అసాధ్యం.

కేశమడు ఇలాంటి భయా ందోళనలతో మక్కిరి బిక్కిరవుతు ండగా, వింతజంతు ముక ఎత్తయి న రాతిపై ది ను ంచి పిల్లంలోకి దూ కి, ఎదు రు గామన్న గు హవు ంధు చప్పిన ఆగి పెద్దగా సకిలించింది. ఆ వెంటనే చీకటి గుయ్యా రంగావున్న గు హలో వు ను కు వు ను కు వు ంటూ చిన్న కాంతి కనబడి, అంతలో పేద్ద కాగడా వెలుగూ, నల్లని పోగా... హాం ఔం ఫిట భట ాహం అన్న భీకరమైన గొంతూ వినిపించింది. కేశవుడు నిలువెల్లా వణికి పొయూ డు. వు రు ణంలో అతడు ఒరను ంచి కత్తిదూ సి, వింతజంతు మపై ది ను ంచి కిందికి దూ కాడు.

గుహ మళ్ళీ ఎప్పటిలా చీకటి మయమై పోయింది. వెలుగూ, పొగా మటు వూ యు మయినై. వు ంత్రం పఠిస్తు న్న గొంతు కూడా ఆగి పొయు ంది.అంతా నిశ్శబ్దం. ఈ వింత వూ ర్పు కేశమ్మణ్ణి ఆశ్చర్యపిరిచింది. గు హలో ఎవడోమన్నాడు, వాడు రా ్సు డు కావచ్చు,



వూ ంత్రికుడు కావచ్చు లేక నరవూ ంసి భ"కు డైన అడివివు నిషీ కావచ్చు!

కేశవుడు ఒక్క త టికాలంలో ఓ నిర్ణయూ నికి వ చ్చాడు . గు హిలోవున్న వాణ్ణి తను చీకటివల్ల చూ డలేక పోయూ డు గాని, వాడు వెలుగులోవున్న తనను చూసి వుంటాడు. తనను పి నాయూ సింగా పిట్టుకునేందు కు వాడే దో పిన్నాగం వేస్తున్నాడనే దాంట్లో సిందేహిం లేదు . కనక తను సాధ్యవైనంత వేగంగా అక్కణ్ణించి పారిపోవాలి. కేశవుడు ఇలా అను కుంటూ నే వింతజంతు మకోసిం చూ శాడు . కాని అది అతడికిఅందు బాటు లో లేదు . అల్లంతదూ రాన ఒక రాతి నాను కుని నిలబడి, ఎదు రు గావున్న వు రోబండరాళ్ళు ని కొవ్వు మతో కువ్వు మతు న్నది.కేశవుడు ఒక్క పరుగున వెళ్ళి దానిని పట్టుకునేందుకు వు ందు కు దూ కాడు . కాని కేశవుడు సిపీ

పించేలోపల వింతజంతువు ఛెంగున ఎగిరి బండరాళ్ళు వీ ద నిలబడింది.

కేశవుడిలో కలిగిన నిరాశ అంతాఇంతా కాదు . సిరిగ్గా ప్రాణాపాయ ం కలిగే సివు య ంలో వింతజంతు మాతనను అందకుండా పోయ ంది. కాలినడకను అక్కణ్ణించి పారిపో ప్రియ త్నించటం ేవ ం కాదు . రాళ్ళ వాటు న పొంచివున్న ఏ క్రూరమృగమైనా తనను ఇట్టే పిట్టుకుని చంపీ తినగలదు .

ఇప్పుడేం చేయాలి? కేశవుడు గుండెరాయి చేసు కున్నాడు . కత్తివున్న చేతిలోనే కొన్ని అంబు లు కూడా పిట్టుకుని, ఎడవు చేతితో విల్లు పిట్టుకుని అతడు జాగ్రత్తగా గు హి ముందు నుంచి ఒక్కొక్క అడుగే వెనక్కు వేయ సాగాడు .

హిఠాత్తుగా గు హిలో పేద్ద కాంతి కనిపీం చింది. ఆ వెలుగులో కేశవుడికి సన్నని పొడ వాటి గడ్డం, నల్లని వు ఖం, నెత్తివీ ద కువ్వు కట్టిన శిరస్త్రాణం గల ఒక వికటాకారు డు కనిపీంచాడు . అతణ్ణి చూ స్తూనే కేశవుడు నిలు చు న్న చోట ఆగిపోయూ డు .

''వత్సా, భయు పిడకు, భయు పిడకు, అభయు వి స్తున్నాను ! నిన్నేకాక, నీ వు సిలి తండ్రినికూడా దు ర్మార్గులైన రాజభటు ల ను ంచి కాపాడే భారం నాది!'' అంటూ ఆ వికటాకారు డు గు హిలోపిలిను ంచి బయు టికి వచ్చాడు .

ఆ వికటాకారు డి వూ టలు కేశవుడి శరీ రాన్ని జలదరింపచేసినై. ''వీడెవడో గాని నా గు రించి సిర్వం తెలు సు కున్నాడు ,'' అను కు న్నాడతడు . ఇప్పుడు తను పారిపోయే

ప్రియు త్నం చేయు టం వ థా. అందు వల్ల వే లు కన్న కీడే ఎక్కువ కలగవచ్చు. ఎంతో గాఢవు కనబర్చు స్తున్న ఈ వికృతాకారు డు తన ను ంచి ఎలాంటి సహాయు ం ఆశించి తననూ, తన తండ్రినీ రాజభటు ల ను ంచి కాపాడ తానని అభయు మి స్తున్నాడు ?

''వత్సా, న మ్మానా శక్తి సామ ర్థ్యాలను శంకిస్తున్నావా? ఇటు రా, గు హలోకి రా!'' అంటూ వికృతాకారుడు వెనుతిరిగి గుహలోకి వెళ్ళబోయేవాడల్లా ఆగి, కదలక నిలబడిమన్న కేశవుణ్ణి చూస్తూ, ''నా వెంట గుహలోకి వచ్చేందు కు భయ మా ?'' అని ప్రశ్నించాడు .

ఆ ప్రశ్న కేశమడికి కోపం తెప్పించింది. తననేదో పిరికిపింద కిందకట్టి వీడు మా ట్లాడు తు న్నాడన్న అభిప్రాయ ం కలగగానే, కేశమడు ధైర్యంగా ముందుకు నడుస్తూ, ''నీ వెంట గు హలోకికాదు, మరెక్కడికి రమ్మన్నావస్తాను. అడవిలోపుట్టి అడవిలో పెరిగినవాణ్ణి. భయ ం అంటే ఏమి టో నాకు తెలీదు . పోతే, నన్ను బాధిస్తున్న సంశయ ం ఏమి టంటే, నీకు నన్ను గు రించీ, నా తండ్రిని గు రించీ ఎలా తెలు సా అని!'' అన్నాడు .

''అంతేనా? అయి తే గు హలోకిరా, సంశయ నివారణ చేస్తాను . గు హలోమన్న కాలభైరవమడి కళ్ళల్లోకి తొంగి చూ శావంటే, లోకంలో ఎక్కడ ఏమి జర గు తు న్నదీ నీమతెలు సు కోవచ్చు,'' అన్నాడు వికృతాకారు డు .

కేశవుడు అతడివెంట గుహలోకివెళ్ళాడు. గు హలోపల ఆ చీకటిలో ఓ పిదడు గు లు నడిచిన తరవాత పిక్కగా కొండరాతిలో తొలిచిన చిన్న బిలం ఒకటి కనిపించింది. అందు లో అంత ఎత్తున్న ఒక కుక్క ఆకారం-రాతిలో



మలిచినది వున్నది. దాని రెండు కళ్ళూ నిప్పు కణాల్లా మెరుస్తున్నవి.

"వీడే కాలభైరవుడు! ఉపాసికుల ఊడల మర్రి, శత్రువుల పాలిటి బ్రహ్మజెముడు! జై కాలభైరవా!" అంటూ వికటాకారుడు ముని వేళ్ళతో విగ్రహం కళ్ళను ఒకసారి తాకి, చప్పున వెనకడుగు వేస్తూ, "కేశవా, ఇప్పుడు కాలభైరవుడి కళ్ళల్లోకి చూడు! అదుగో నీ తండ్రి, అవిగో నీ ఆలమందలు! రాజభటులను చూశావా... విచ్చుకత్తులతో, ఆహ్హాహ్హా!" అంటూ బిగ్గరగా నవ్వసాగాడు.

కేశవుడు ముందుకు వంగి కాలభైరవుడి కళ్ళల్లోకి చూశాడు.

కేశవుడి ముసలి తండ్రి గుబురుగా వున్న ఒక చెట్టుకొమ్మల్లో కూచుని వున్నాడు. ఆవులు అడవిలో చెల్లాచెదురుగా పరిగెత్తుతున్నవి. వాటిని అన్నివైపుల నుంచీ చుట్టుముట్టుతూ రాజభటులు గుర్రాలమీద తరుముకు వస్తున్నారు.


ఆ దృశ్యం చూస్తూనే కేశవుడికి ఎక్కడ లేని విచారం కలిగింది. తన తండ్రి ప్రాణభయంతో చెట్టుమీద దాక్కున్నాడు. తన ఆలమందను రాజభటులు పట్టుకుపోవాలని చూస్తున్నారు. ఆ పశువులు లేకపోతే తన తండ్రి అడవిలో ఆకూ అలమూ తిని బతకవలసిందే. సమయానికి తను ఈ కొండమీద చిక్కుకుపోయాడు!

వికటాకారుడు కేశవుడి మనోభావాలు తెలిసిన వాడిలా నవ్వుతూ, "దిగులు పడకు కేశవా! నీ తండ్రినీ, నీ ఆలమందనూ కాపాడే భారం నాది," అంటూ గుహలోంచి బయటికి వచ్చి, "శిష్యా, శిష్యా, ఎక్కడ? నువ్వు వెళ్ళి ఆ రాజభటులను తరిమి, మన కేశవుడి తండ్రినీ, ఆలమందనూ కాపాడు!" అంటూ కేకపెట్టాడు.

కాలభైరవుడి కళ్ళల్లోకి చూస్తున్న కేశవుడి దృష్టికి ఒక వింత దృశ్యం కనిపించింది. మనిషి తలా, గబ్బిలంలా రెక్కలూ వున్న ఒక నల్లని పెద్ద ఆకారం అడవిలో రాజభటుల తలలమీద ఎగురుతూ పిల్లటీలు కొట్టసాగింది. ఆ భీకర స్వరూపాన్ని చూస్తూనే రాజభటులు, ప్రాణభయంతో కీచుకీచుమని అరుస్తూ అడవికి అడ్డంపడి పారిపోసాగారు.

-(ఇంకా వుంది)






బేతాళ కథలు

రాకుమారి ప్రశ్నలు

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసీ నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, విద్యాధికులైన కొందరు వ్యక్తుల్లో వివేకం, వినమ్రతా, తమకున్న విషయ పరిజ్ఞానాన్ని అలవోకగా ఇతరులకు వివరించడం గమనిస్తాం. ఐతే, మరికొందరు దీనికి పూర్తిగా భిన్నం. వాళ్ళు విద్యాధికుల మన్న అహంకారం కొద్దీ, తమ మాటల మాయాజాలంతో, ఇతరులను అవహేళన చేయడమో లేక కించపరచటమో చేస్తూంటారు. నిన్నలాంటి వ్యక్తులు ధుస్సాధ్యమైన కార్యానికి పూరికొల్పారేమో



అన్న శంక కలుగుతున్నది. వాళ్ళ స్వభావ స్వరూపాలను నిర్ధారించేందుకు వీలుగా, విలసిత అనే రాకుమార్తె కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

మాల్యవంతం అనే రాజ్యాన్ని పాలించే భూపతిసేనుడికి విలసిత ఒక్కతే కుమార్తె. ఆమెకు రాజు, ఒక మహాపండితుణ్ణి నియమించి, వివాహవయసు వచ్చేసరికి, మంచి విద్యావంతురాలుగా తీర్చిదిద్దాడు. విద్యతో పాటు ఆమెలో కొంత అహంభావం కూడా పెరగడం గమనించిన గురువు భర్తను ఎన్నుకునే విషయంలో విలసితకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం మేలని రాజుకూ, రాణికీ సలహా ఇచ్చాడు.

విద్యలోనే కాక, అందచందాల్లో విద్యుల్లతలా మెరిసిపోయే విలసితను వివాహం చేసుకోవాలని చాలామంది రాకుమారులు పోటీ పడివచ్చారు. ఐతే, వరుని ఎన్నికలో ఆమె ఆలోచన కొంత విలక్షణంగా వున్నది. తను వరించబోయే వాడు అన్నిటా తనకు సమ ఉజ్జీగా వుండాలన్నది, ఆమె నిశ్చితాభిప్రాయం.

భూపతిసేనుడు, కుమార్తె స్వయంవరం ప్రకటించాడు. ఏడాది గడిచినా స్వయంవరానికి వచ్చిన రాకుమారుల్లో ఏ ఒక్కరూ, ఆమె అడిగే ప్రశ్నలకు తృప్తికరమైన జవాబులు ఇవ్వలేకపోయారు.

ఇలా వుండగా, ఒకనాటి ఉదయం రుద్రపీఠం రాజకుమారుడు అభిలాషివర్మ స్వయంవరానికి వచ్చాడు. అతడు గుర్రాన్ని రాజభవనం ముందు ఆపగానే, రాజసేవకుడొకడు పరుగున వచ్చి, గుర్రాన్ని శాలలో కట్టేసి, అభిలాషివర్మను భవనంలోని ప్రత్యేకమందిరంలో విడిదిచేయించాడు.

ఒక గంట కాలం గడిచే సరికి, చిలకపచ్చ చీరలో వనదేవతలా వున్న రాకుమారి విలసిత, తల్లిదండ్రులతో వచ్చి, అభిలాషివర్మకు ఎదురుగా ఆసీనురాలయింది. ఆమె సౌందర్యాతిశయానికి తన్మయుడయ్యాడు, అభిలాషివర్మ. తన వివరాలు తెలిపాడు.

విలసిత మందహాసం చేసి, ''నేను మిమ్మల్ని కొన్ని ప్రశ్నలడుగుతాను. వాటికి మీరు సరైన జవాబులు చెప్పగలిగితే - అంటే నేను ఊహించిన సమాధానాలు చెప్పగలిగితేనే మన వివాహం జరుగుతుంది,'' అన్నది.

తాను సిద్ధమే అన్నట్టు అభిలాషివర్మ తలూపాడు.

విలసీత ఒకసారి గొంతు సవరించు కుని, ''మీ రాజ్యంలో ప్రజలు కాకులా? కుక్కలా?'' అని అడిగింది.

అభిలాషవర్మ ఒక్క క్షణం ఆలోచించి, ''మా రాజ్యంలోని ప్రజలందరూ కాకులే! కుక్కల తరహా వాళ్ళు లేనేలేరు,'' అన్నాడు.

ఆ జవాబు కు విలసీత మందహాసం చేసి, ''మీరు జననం రీత్యా చంద్రవంశస్థులు కదా. స్వభావరీత్యా కూడా చంద్రుడి అంశేనా? లేక ...'' అంటూ ఆగిపోయింది.

ఆ ప్రశ్నకు అభిలాషవర్మ వెంటనే, ''నేను స్వభావరీత్యా సూర్యవంశస్థుణ్ణి!'' అన్నాడు గంభీరంగా.

''మేలు మేలు, రాకుమారా! నా చివరి ప్రశ్న: తండ్రి వనం వెళితే అంతా పరితపిస్తారెందుకు? మళ్ళీ తిరిగి వస్తాడు గదా?'' అన్నది.


అభిలాషవర్మ సాలోచనగా, ''అజ్ఞానం వల్ల!'' అన్నాడు.

''ఇంతకూ వనం వెళ్ళిన తండ్రి తిరిగి వస్తాడంటారా?'' అంటూ సందేహం వ్యక్తం చేసింది విలసీత.

''తప్పకుండా వస్తాడు. ఐతే, తన ఇంటికే రాకపోవచ్చు!'' అన్నాడు అభిలాషవర్మ చాలా గంభీరంగా.

ఆ జవాబు వింటూనే విలసీత, తల్లిదండ్రుల కేసి తల తిప్పి, ''ఈ రాకుమారుడు, నా ప్రశ్నలన్నింటికీ, నేను ఊహించిన సమాధానాలు చెప్పి, స్వయంవరంలో విజయులయ్యారు!'' అన్నది.

కుమార్తె ఇలా అనగానే రాజూ, రాణీ పరమానంద భరితులయ్యారు. భూపతిసుంద్రుడు తన ఆసనంలోంచి లేచి, కాబోయే అల్లుడు



అభిలాషవర్మను ఆప్యాయంగా కౌగలించుకున్నాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, ఈ రాకుమారీ, రాకుమారుల ప్రశ్నోత్తరాలు అంతా మూగచెవిటి వాళ్ళ ముచ్చటలా కనిపిస్తున్నదిగదా? అన్నీ అస్తవ్యస్తమైన ప్రశ్నలు; అయోమయమైన సమాధానాలనిపించడం లేదా? ఈ సందేహాలకు సమాధానం తెలిసి కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "రాకుమారి విలసిత ప్రశ్నలకు అభిలాషవర్మ ఆమె తృప్తి పడే ధోరణిలో జవాబులిచ్చాడు. 'మీ రాజ్యంలోని ప్రజలు కాకులా? కుక్కలా?' అన్న ప్రశ్నకు మా రాజ్యంలోని ప్రజలందరూ కాకులేనని జవాబివ్వడంలో అర్థం; ఏ ఆహారం దొరికినా అన్నీ కలిసి తినడం కాకుల స్వభావం. మా ప్రజలంతా అలాంటి వారేననీ, ఐకమత్యంతో మసలుకుంటారనీ, కుక్కల్లాగా జాతివైరంతో నిండు విస్తరిని చించివేయరనీ చెప్పడం. 'మీరు చంద్రవంశస్థులు గదా. స్వభావరీత్యా కూడా మీది చంద్రుడి అంశేనా?' అన్న ప్రశ్నకు—తాను స్వయంప్రకాశం లేని చంద్రుణ్ణి కాదనీ, స్వభావరీత్యా స్వయం ప్రకాశంగల సూర్యవంశస్థుణ్ణనీ జవాబిచ్చాడు.

ఇక, 'తండ్రి వనం వెళితే (తండ్రివనం అన్నదానికి; పితృవనం అనే మరొక అర్థంలో శ్మశానం) అందరూ పరితపిస్తారెందుకు? ఆయన మళ్ళీ తిరిగి వస్తాడు గదా - ఇంతకూ వనం వెళ్ళిన తండ్రి తిరిగి వస్తాడంటారా?' అన్న ప్రశ్నలు: శ్మశానం పాలైన తండ్రిని గురించి ఎవరైనా పరితపించక మానరు. ఐతే, ఆయన తిరిగి రావడం, రాకపోవడం అనేది, ఆయా వ్యక్తుల నమ్మకం మీద ఆధారపడిఉంటుంది. మరు జన్మలో తండ్రి తన ఇంటనే జన్మించక పోవచ్చునా, మరొక ఇంట అయినా జన్మించగలడని సమాధానమిచ్చాడు. ఇదంతా ఆలోచించినప్పుడు రాకుమారీ, రాకుమారుల ప్రశ్నోత్తరాలు మూగ చెవిటివాళ్ళ ముచ్చట కాదని స్పష్టమవుతుంది," అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. - (కల్పితం)

[ఆధారం: రాఘవరాజు పట్టాభిరామరాజు రచన]



విదేశ పూర్వగాథలు (ఉత్తర అమెరికా, సియోక్స్ తెగ)

లోయచివరి నిటారుబండ!

గ్రామ సీమలకు దూరంలో ఒకానొక లోయ ప్రాంతంలో చాలా ఎత్తయిన నిటారు బండ ఒకటి ఉంది. దాని మీద తరచూ మేఘాలు తేలి ఆడుతూ ఉంటాయి. అంత ఎత్తయినదన్నమాట అది! అయితే, మామూలు కొండ శిఖరాల్లా దాని కొస మొనదేలి ఉండదు. బల్లపరుపుగా బడిపిల్లలు వినోద యాత్రకు వెళ్ళడానికి చాలినంత విశాలంగా ఉంటుంది దాని ఉపరితలం.

అయితే, ఉపరితలానికి ఎక్కి వెళ్ళాలంటే సాధ్యపడదు. ఒకసారి కొందరు పర్వతారోహకులు ఉత్సాహం కొద్దీ తాళ్ళు, మేకులు, మిత్రుల సాయంతో ఆ బండ ఉపరితలానికి చేరుకోగలిగారు. అయితే, తీరా అక్కడికి చేరాక, ఆ ఎత్తయిన కొండపైనుంచి కిందికి దిగడం అసాధ్యమని గ్రహించి వెలవెలబోయారు. ఆఖరికి హెలికాప్టర్ సాయంతో వారిని అక్కడినుంచి కిందికి దించడం జరిగింది!

అయితే మనం ఇప్పుడు చెప్పుకోనున్న కథ వీరికి సంబంధించినది కాదు. చాలాకాలం క్రితం, అంటే హెలికాప్టర్లూ, విమానాలూ, వైర్‌లెస్సులూ కనుగొనడానికి కొన్ని శతాబ్దాలకు పూర్వం జరిగిన కథ. ఆ కాల ఘట్టంలో స్థానికులైన ఇద్దరు కుర్రాళ్ళు, ఈ ఉపకరణాల సాయం లేకుండానే కిందికి దిగి వచ్చారు. ఎలా? ఇక్కడ మీకో విషయం చెప్పాలి. అసలా కుర్రాళ్ళు బండ ఉపరితలానికి ఎక్కి వెళ్ళలేదు. ఎక్కి పైకి వెళ్ళకపోతే, దిగివచ్చే సమస్యే లేదు కదా, అనుకుంటున్నారు కదూ! అయితే వాళ్ళు బండ ఉపరితలం మీదే ఉన్నారు. ఎక్కకుండానే ఉపరితలాన్ని ఎలా చేరారు? తెలుసుకోవాలని కుతూహల పడుతున్నారు కదూ? అప్పుడు ఈ కథ చదవండి:

ఇద్దరు కుర్రాళ్ళు తేలికయిన కొయ్యతో చేసిన బంతిని ఇటూ అటూ విసురుతూ, పట్టు





కుంటూ ఉత్సాహంగా ఆడుకుంటున్నారు. అలా ఓసారి ఒక కుర్రాడు విసిరిన బంతి గ్రామం చివర ఉన్న చిన్న కొండకు అవతల పడింది. బంతి కోసం ఆ కుర్రాళ్ళు కొండను ఎక్కవలసి వచ్చింది. కొండమీదికి చేరిన కుర్రాళ్ళు, చుట్టుపక్కల కలయ చూశారు. కొండకు ఆవలివైపున రకరకాల పుష్ప ఫలవృక్షాలుగల అందమైన లోయ కనిపించింది. ఆ చెట్ల మధ్య బుల్లి బుల్లి సాధు జంతువులు కొన్ని హాయిగా దాగుడుమూతలు ఆడుకుంటున్నాయి.

కుర్రాళ్ళిద్దరూ అపరిచితమైన ఆ లోయలోకి దిగి బంతి కోసం వెతకసాగారు. కాని దాన్ని కనుగొనలేకపోయారు. చేతికి అందే ఎత్తులో ఉన్న మధుర ఫలాలను కోసి తింటూ, బంతిని వెతుక్కుంటూ ఇంకా ఇంకా ముందుకు వెళ్ళారు. తమ గ్రామం నుంచి చాలా దూరం వచ్చామన్న సంగతి వాళ్ళు గ్రహించలేకపోయారు. సాయంకాలమై, సూర్యుడు అస్తమించాడు. వెన్నెల వెలుగులో లోయ అందాలను తిలకిస్తూండగా, అంతవరకు గుహలో ఉన్న అతి పెద్ద భయంకరమైన ఎలుగుబంటు ఒకటి వెలుపలికి వచ్చింది. ఆ కుర్రాళ్ళను చూసి ఎలుగుబంటు అమితానందం చెందింది. ఎందుకూ? వెన్నెలలో ఆడుకోవడానికి ఇద్దరు ఆటగాళ్ళు దొరికారనా? కాదు, కాదు. రుచికరమైన ఆహారం దొరికిందని!

అది తమ మీదికి ఉరకడానికి ఆయత్తమవుతోందని కుర్రాళ్ళు గ్రహించారు.

“ఒక్క నిమిషం ఆగు ఎలుగుబంటు దొరా! ఎందుకంత తొందర? మమ్మల్ని మా చివరి ప్రార్థనను చేసుకోనివ్వు!” అన్నారు కుర్రాళ్ళు. ఎదురైన అపాయమే వారిలో అమితధైర్యాన్ని పురికొల్పింది.

“ప్రార్థనా? అది మీకెలా ఉపయోగపడగలదు? మీరు నా నుంచి తప్పించుకువెళ్ళి దాక్కోడానికి చోటు లేదు. నాతో పోరాడడానికి మీ వద్ద ఆయుధాలు లేవు. మిమ్మల్ని వచ్చి రక్షించడానికి చుట్టుపక్కల ఒక్కరూ లేరు.

అయినా, నన్ను చూడగానే హడలిపోయి మూర్ఛపోని మనుషులను నేనింతవరకు చూడలేదు. మీరిద్దరే అందుకు మినహాయింపు. అలాంటి మీరు చాలా రుచిగానూ ఉండగలరని అనుకుంటున్నాను," అన్నది ఎలుగుబంటు.


ఆ కుర్రాళ్ళు, వాళ్ళ తెగ మనుషులూ కొలిచే దేవుడి పేరు వాంకాటాంకా. "ఓ వాంకా టాంకా! ఈ భయంకరమైన ఎలుగుబంటుకు ఆహారం కావడానికేనా మమ్మల్ని ఈ అందమైన లోయలోకి నడిపించావు? మేము తప్పించుకునే మార్గమే లేదంటున్నదీ ఎలుగుబంటు. మాకేదైనా మార్గం చూపించే భారం నీదే!" అంటూ కుర్రాళ్ళిద్దరూ కన్నీళ్ళతో ప్రార్థించారు.

వాంకా టాంకా వాళ్ళ మొర ఆలకించాడు. కుర్రాళ్ళుగాని, ఎలుగుబంటుగాని ఏం జరుగుతున్నదో గ్రహించేలోగా, అంతవరకు కుర్రాళ్ళు నిలబడిన భూభాగం అలాగే పైకి నిటారుగా పెరగసాగింది. అలా అది పెరిగి పెరిగి ఎలుగుబంటు అందుకోలేనంత ఎత్తుకు చేరింది.

ఎలుగుబంటు కోపావేశంతో గోళ్ళతో ఆ నిటారు బండను రక్కింది. దాన్ని పలుసార్లు చుట్టివచ్చింది. కుర్రాళ్ళు తమ దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. అయితే, ఆ తరవాత ఏం చేయాలో తెలియక తికమకపడ్డారు. వాంకా టాంకా సంకల్పం మేరకు, వాళ్ళ తెగప్రజలకు ప్రీతిపాత్రమైన వాన్‌బ్లీ అనే గరుడపక్షి అక్కడికి ఎగురుతూ వచ్చి, ఇద్దరు కుర్రాళ్ళనూ ఒక్కొక్కరిగా వాళ్ళ గ్రామ సమీపంలో ఉన్న చిన్న కొండ మీదికి చేర్చింది. కుర్రాళ్ళు వాళ్ళ ఇళ్ళు చేరేసరికి అర్ధరాత్రయింది. తమకు ఆరోజు కలిగిన అద్భుతమైన అనుభవం గురించి తెలియజెప్పారు. తెల్లవారగానే గ్రామప్రజలు కొండ మీదకు వెళ్ళి ఎక్కడో దూరంగా కనిపిస్తున్న నిటారు బండను చూసి అక్కడి నుంచే భక్తితో మొక్కుకున్నారు.

ఇప్పుడు 'అమెరికన్ ఇండియన్స్' అని పిలువబడుతున్న స్థానికుల భూములను తెల్లవారు ఆక్రమించడానికి పూర్వమే ఇది జరిగింది. తెల్లవారు ఈ ఒంటరి బండను 'దయ్యాల బండ' (డెవిల్స్ రాక్) అని పిలిచేవారు. దానికి వాళ్ళు ఆ పేరెందుకు పెట్టారో స్థానికులకు తెలియదు. 'డెవిల్' ఒకవేళ తెల్లవారి నేస్తమేమో అనుకున్నారు. స్థానికులు మాత్రం దానిని 'ఎలుగుబంటు బండ' అని పిలవసాగారు.

-(ఎం.డి)





పిల్లల రచనలు

ధనికవర్తకుడైన బిచ్చగాడు



కార్తిక్ భూషణ్,
ఉడుపి

చాలాకాలం క్రితం ఒక చిన్న గ్రామంలో ఆదిత్య, అనుదీప్ అనే ఇద్దరు అన్నదమ్ములు నివసిస్తుండేవారు. వాళ్ళు ఒకరినొకరు ప్రాణ సమానంగా ప్రేమించుకునేవారు. తల్లిదండ్రులు పోవడంతో కడుపు నింపుకోవడానికి వాళ్ళే స్వయంగా కష్టపడి పని చేసేవారు. చేపలు పట్టి అమ్మి దానితో పొట్టపోసుకునే వారు.

ఒకనాడు వాళ్ళకు ఎక్కువ చేపలు దొరికాయి. వాటిని అమ్మి ఆనందంతో ఇంటికి చేరారు. కొంతసేపటికి ఎవరో తలుపు తట్టిన చప్పుడయింది. అనుదీప్ వెళ్ళి తలుపు తెరిచి చూశాడు. కుంటి బిచ్చగాడొకడు కనిపించాడు. అనుదీప్ వాడి మీద దయ తలచి, ఇంటిలోపలికి వెళ్ళి గిన్నెలో కొంత అన్నం, వేయించిన చేపలు తెచ్చి బిచ్చగాడి పళ్ళెంలో వేశాడు. వాటినెంతో ఆబగా తిన్న బిచ్చగాడు, అనుదీప్‌కు కృతజ్ఞతలు చెప్పుకుని, వెళ్ళిపోయాడు.

మరునాడు అదే బిచ్చగాడు మళ్ళీ అదే సమయానికి వచ్చి వాళ్ళ ఇంటి తలుపు తట్టాడు. అనుదీప్ ఇంట్లో లేడు గనక, ఆదిత్య వెళ్ళి తలుపు తెరిచి చూశాడు. బిచ్చగాణ్ణి చూడగానే చీదరింపుగా విసుక్కున్నాడు. కాని ఆ తరవాత ఒక్కక్షణం ఆలోచించి ఇంటి లోపలికి వెళ్ళి చేపలు పట్టే గాలం కర్ర తీసుకుని బయటకు వచ్చాడు. ఇంటి తలుపు మూసి బిచ్చగాణ్ణి తన వెంట రమ్మని ముందు నడిచాడు. ఇరువురూ దాపులనున్న చెరువుగట్టును సమీపించగానే, ఆదిత్య ఆగి, బిచ్చగాడి చెయ్యి పట్టుకుని, ''ఈ గాలం కర్ర నువ్వు తీసుకో. గాలానికి ఎర గుచ్చి, ఇలా నీళ్ళలోకి విసిరి కొంతసేపు కదలా మెదలక కూర్చో. చేప పడుతుంది. ఇకపై బిచ్చమెత్తడు



మానేసి, స్వశక్తితో సంపాదించడం నేర్చుకో,'' అని చెప్పి తిరిగి వచ్చేశాడు.



ఆ తరవాత కొన్ని సంవత్సరాలు గడిచి పోయాయి. ఒకనాడు దాన ధర్మాలకు, కరుణా స్వభావానికి పేరు గాంచిన ధనిక వర్తకుడొకడు తమ గ్రామానికి వస్తున్నాడని అందరూ చెప్పుకోసాగారు. అంత పెద్ద ధనికుడు తమ గ్రామాన్ని వెతుక్కుంటూ ఎందుకు వస్తున్నాడా అని అందరూ ఆశ్చర్య పడసాగారు.

అనుకున్నట్టుగానే అందమైన ఒక గుర్రబ్బండిలో ఆ ధనికుడు రానే వచ్చాడు. గ్రామస్థులందరూ ఆయనకు స్వాగతం చెప్పడానికి ఎదురు వచ్చారు. వారిలో అనుదీప్, ఆదిత్యలు కూడా ఉన్నారు. బండి ఆగగానే, అందులో నుంచి దిగిన ధనికవర్తకుడు తిన్నగా ఆదిత్య వద్దకు వెళ్ళి, "నన్ను గుర్తుపట్టలేదా, బాబూ?'' అని అడిగాడు.

''తమ వంటి ధనికవర్తకుణ్ణి నా జీవితంలో ఏనాడూ చూడలేదు,'' అన్నాడు ఆదిత్య మెల్లగా, తల అడ్డంగా ఊపుతూ.

వర్తకుడు మందహాసం చేస్తూ, ''చూశావా నాయనా! ఒకరోజు మీ ఇంటికి భిక్షం కోసం వచ్చిన ఒక బిచ్చగాణ్ణి తీసుకుపోయి చేపలు పట్టేవిద్య నేర్పావు గుర్తుందా? ఆ బిచ్చగాణ్ణే నేను. నువ్వు నేర్పిన విద్యే నన్నింత ఉన్నత స్థితికి తీసుకువచ్చింది. ఆ గొప్ప విద్యను నేర్పినందుకు కృతజ్ఞతగా నేను సమర్పిస్తున్న ఈ చిరు కానుకను స్వీకరించు,'' అంటూ బంగారం, తళతళా మెరుస్తున్న మణులూ, మాణిక్యాలు నిండిన ఒక సంచీని ఆదిత్యకు అందించాడు.

ఆదిత్య ఆనందానికి అవధులు లేకపోయింది. ఏం చెప్పడానికీ తెలియక అలాగే నిలబడ్డాడు. పక్కనే నిలబడ్డ అనుదీప్ ఒకడుగు ముందుకు వచ్చి, ''ఆకలితో అలమటిస్తున్న నీకు ఆహారం పెట్టాను కదా? నన్ను మరిచిపోయావా?'' అని అడిగాడు వర్తకుణ్ణి.

''మరిచిపోలేదు బాబూ! ఆకలికి ఆహారం పెట్టి, నా ప్రాణాలు కాపాడిన పుణ్యాత్ముడివి కదా నువ్వు. అయినా, నువ్వు పెట్టిన ఆహారం నన్ను ఒక్కరోజు మాత్రమే కాపాడింది. అయితే, మీ అన్నయ్య చేసిన సాయం జీవితమంతా నన్ను కాపాడుతున్నది. అయినా, నువ్వు చేసిన సాయానికి, దీనిని తీసుకో,'' అంటూ అనుదీప్‌కు ఒక బంగారు హారాన్ని ఇచ్చాడు వర్తకుడు.

ఆ తరవాత ఆ అన్నదమ్ముల పరోపకార బుద్ధికి మరొకసారి కృతజ్ఞతలు చెప్పి, వర్తకుడు అక్కడి నుంచి బయలుదేరాడు.




న్యాయనిర్ణయం



కే. స్నేహ
హైదరాబాద్

శాంతిపురం అనే గ్రామంలో రామయ్య, భీమయ్య అనే ఇద్దరు రైతులు ఉండేవారు. ఇద్దరి పొలాలూ పక్కపక్కనే ఉండేవి. ఇద్దరిలో రామయ్య పేదవాడే కాని చాలా మంచి వాడనే పేరుంది. భీమయ్య ధనికుడైనప్పటికీ ఎదుటివారి మేలు చూడలేని పరమ స్వార్థపరుడు.

ఒకరోజు రామయ్య తన పొలం దున్నుతూ తనకు, 'ఎన్నాళ్ళీ కష్టాలు? ఏ దేవుడైనా కరుణిస్తే బావుణ్ణు కదా?' అనుకోసాగాడు. అంతలో నాగలి కర్రుకు పెద్దరాయి అడ్డు పడి ఎద్దులు ఆగిపోయాయి. రామయ్య పలుగు తెచ్చి రాయిని తొలగించాడు. ఆ రాయి కింద ఒక పాత ఇనుపపెట్టె కనిపించింది. ఆ పెట్టెను తెరిచి చూస్తే, పాతకాలపు బంగారు నగలు! రామయ్య ఆశ్చర్యానందాలతో దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.



అదే సమయంలో అటు కేసి వచ్చిన పక్క పొలం భీమయ్య, ఆ నగల పెట్టెను చూశాడు. రామయ్యకు పట్టిన అదృష్టాన్ని చూడగానే అతడి కడుపు మండిపోయింది. వాటిని కాజేయడం ఎలాగా అని ఆలోచిస్తూ రామయ్యను సమీపించి, ''ఏమిటి రామయ్యా, నగలా? ఇలా ఇవ్వు చూద్దాం,'' అంటూ వాటిని తీసుకుని ఒక్కొక్కటిగా పైకి తీసి చూస్తూ, ''అరరె, ఇవన్నీ మా అమ్మ నగలు. చాలా కాలం క్రితం పోయాయి. ఎన్నో చోట్ల వెతికించాము. కనిపించ లేదు. చివరకు ఇక్కడ దొరికాయన్నమాట!'' అంటూ వాటిని తనతో తీసుకుపోబోయాడు.

వెంటనే రామయ్య ఆ పెట్టెను లాక్కొని, ''ఇవి మీ అమ్మ నగలు కావు. అంతా అబద్ధం. ఇవి నాకు నా పొలంలో దొరికాయి. దేవుడు ఇచ్చినవిగా భావిస్తున్నాను,'' అన్నాడు దృఢంగా.

భీమయ్య పట్టరాని కోపం నటిస్తూ,

''ఇవి వు వూ ్మటికీ వూ అవు ్మనగలే. పిద, గ్రావూ ధికారి దగ్గరికి. ఎవరివో తేల్చుకుందాం,'' అన్నాడు.

ఇద్దరి వాదనలూ విన్న గ్రావూ ధికారికి ఈ సివు స్యను ఎలా పరిష్కరించాలో తెలియు లేదు. భీవు య్య స్వార్థ పిరు డనే విషియు ం గ్రావూ ధికారికి తెలు సి. రావు య్య నిజా ్యు తీ పిర డన్న సంగతి ఆయు నకు తెలు సు. అసిలు సిత్యాన్ని నిరూ పీంచడం ఎలాగా అని ఆలోచించిన గ్రావూ ధికారి, నగల పెట్టెను తన దగ్గరే ఉంచు కుని, తీర్పు రేమి చెబుతానని ఇద్దరినీ పంపేశాడు.

వు ర నాడు గ్రావూ ధికారి తీర్పు కోసం రావు య్య, భీవు య్య వచ్చారు. గ్రావూ ధికారి ఎలాంటి తీర్పునిస్తాడో చూ డ్డావు ని గ్రావు ప్రిజలు కూడా రచ్చబండ వద్ద గు వి గూడారు. గ్రామాధికారి వచ్చి, పెట్టెను తెరిచి పిరిశీలనగా చూ స్తూ, ''వీ ఇద్దరి వాదనలూ విన్న తరవాత ఈ నగలు ఎవరికి చెందాలన్న విషియు ం గు రించి .....'' అంటూ ఇంకా ఏదో చెప్పబోతూ గుర్రపుడెక్కల చప్పుడు వినిపించ డంతో వెనక్కు తిరిగి చూశాడు. రెండు గుర్రాలపై వచ్చిన రాజభటు లు కిందికిదిగి, గ్రావూ ధికారిని సివూ పించి, ''వు హా రాజుగారు, వేటకు వచ్చి, సివూ పి అరణ్యం వద్ద విడిది చేసి ఉన్నారు. తమరిని వెంట బెట్టుకురమ్మన్నారు,'' అన్నారు.

అంతలో వాళ్ళ ద ష్టి గ్రావూ ధికారి వు ంద తెరిచి వున్న పెట్టెలోని నగల మీద పడింది. వాళ్ళు ఆశ్చర్యంతో ఆ నగలను చేతిలోకి తీసు కుని పిరిశీలనగా చూ సి, ఒకరి వు ఖాలొకరు చూ సు కుంటూ, ''ఇవి వు హారాణిగారి ఆభర ణాలు. కొంతకాలం క్రితం దొంగిలించ బడ్డాయి. ఇవి మీకెక్కడివి?'' అని అడిగారు.




గ్రావూ ధికారి రావు య్య, భీవు య్యల తగమా గురించి చెప్పాడు. ''అంటే, ఇద్దరూ తోడు దొంగలన్న వూ ట! పిదండి వు హా రాజుగారి దగ్గరికి,'' అని గద్దించారు భటు లు.

భీవు య్య గడగడ వణు కుతూ గ్రావూ ధికారి కాళ్ళపైబడి, ''అయ్యా, ఈ నగలతో నాకెలాంటి సంబంధమూ లేదు. ఇవి రావు య్యకు అతడి పొలంలో దొరికాయి. దు ర్బు ద్ధితో వాటిని కాజేయూ లను కున్నాను. నన్ను ్షవు ంచి రక్షించండి,'' అన్నాడు.

''భీవు య్యా, నీ దు ర్బుద్ధిని నీ నోటి గు ండా బయు ట పెట్టించాలనే ఈ పిథకం వేశాను. వీరు రాజభటు లు కారు. నా వు నుషు లే. నీవికావని ఒప్పుకున్నావుకాబట్టి ఈ నగలను రావు య్యకు ఇస్తున్నాను. వు ంచి వాట్ని వంచించా లను కున్న నీ దు ర్బుద్ధికి వంద వరహాలు జరి మానా విధిస్తున్నాను. ఇక మీదటనైనా బుద్ధిగా వు సిలు కో,'' అన్నాడు గ్రావూ ధికారి గంభీరంగా.









దేవశిష్ మొహంతి,
మయూర్ భంజ్



శ్రుతి క్రుత్తిక,
హైదరాబాద్







మణిదీప రాణా,
పశ్చిమ బెంగాల్

THE ADVENTURES OF G-man


అంద్రోమేనియా రాప్టల్లా- భాగం 2

సమర్పిస్తున్నది





జరిగిన కథ: సమాంతర విశ్వాలలోని ఇతర జీ-మ్యాన్‌లని వెతుకుతూ, మన జీ-మ్యాన్ స్త్రీలే పరిపాలిస్తున్న మరో ప్రపంచాన్ని చేరుకుంటాడు. ఇక్కడ జీ-మ్యాన్ ఉన్నాడా లేదా అని సందేహిస్తున్న సమయంలో, ఆ ప్రపంచపు జీ-మ్యాన్ ఒక రాక్షసుడితో పోరాడుతూ వస్తాడు. అదొక్కటే సరిపోదన్నట్టు, అతను కాస్త...







*బయటి గెలాక్సీలో ఉన్న జురాక్స్ గ్రహంలో నివసించేవారు. ఈ గ్రహం, మన భూమిలాగానే ఆవిర్భవించింది. కాకపోతే, పరిస్థితులు ఎలాటివంటే అక్కడి డైనోసార్‌లు అంతమొందిపోలేదు.

నేను నీకు
సన్మానం చెయ్యాలా?
నువ్వలా నన్ను
కళ్ళప్పగించి చూడడం
మానకపోతే, నేను నీ
తలపై ఒక్క మొట్టికాయ
వేస్తా కూడా.

అది తర్వాత చూసుకోవమ్మా.
కాని ఇది నేను నమ్మలేకపోతున్నాను.
సుజాతా, నువ్వు, జీ-వుమన్
అవుతావని అనుకోలేదు నేను...

ఏమన్నావ్?
నా పేరు నీకెలా తెలిసింది?
నువ్వు ఏ గ్రహం నుండి వచ్చావు?

నువ్వా కారుని
మొయ్యడం నేను చూశాను.
నువ్వు ఒక ఆడదానిలా
పోట్లాడతావు!


మ్మ్మ్మ... నీ ప్రశంసకి ధన్యవాదాలు. అది ఓ పెద్దగాథలే...


అయితే చిన్నది చేసి చెప్పు. అదీ ఈ రాక్షసుడు నా ప్రపంచాన్ని నాశనం చెయ్యకముందే చెప్పు.


సరే విను...




Parle-G



తర్వాత...

ఓహో, నువ్విక్కడికి ఒక మగవాణ్ణి వెతుక్కుంటూ వచ్చావు. కానీ నేను తగిలాను..

ఇప్పుడు నీ ముఖంలో చూపు నాకర్థం అవుతోంది. చాలా ఆసక్తికరంగానూ, అయినా అర్థం చేసుకోవడానికి కష్టం గానూ వుంది. కానీ నువ్వు చెప్పింది నేను నమ్ముతాను, నువ్వు కనక ఈ కీటకాన్ని నిర్మూలం చేస్తే..

నిజానికి నాకో ఐడియా వుంది. ఈ ''కీటకం'' ఒక జురాక్సియన్. మరో గ్రహపు శాల్తీ. దాన్ని మనం చంపలేకపోతే, తన గ్రహానికి పంపేద్దాం.

అంటే, వాళ్ళ అమ్మని వెతుకుతూ పోవాలనా నీ ఉద్దేశం?

కాదు, నే చెప్పేదేమిటంటే...

మగాళ్ళు...
ఒక జోకుని కూడా
భరించలేవేం?

నువ్వు చెబుతున్నది నాకర్థం
అయింది. మనం దీన్ని అంతరిక్షంలోకి
విసిరేద్దాం, ఒక నిర్దిష్టమైన పలాయన వేగంతో.
దాని నిర్దిష్ట మార్గం జురాక్స్ గ్రహం వైపు
ఉండేట్లు చేద్దాం. సరేనా?

మ్మ్...మ్మ్... సరే,
అలాగే చేద్దాం.

ముందు దాన్ని పట్టుకుందాం.
మన శక్తులను కలిపి,
దాన్ని వాళ్ళ ఇంటికి పార్సెలు
కట్టేద్దాం. రెడీ?

చెప్పు మరి.

ఒకటి...

రెండు...

మూడు

బైబై
బాబూ...

నువ్వక్కడికి
వెళ్ళిన తర్వాత ఉత్తరం
రాయడం మర్చిపోకేం...


హెహెహె...
నువ్వు వినోదపు
మనిషివే కాస్త.
మగవాణ్ణయినందుకా?
అలా అని
నేననలేదు.
నువ్వు
అనబోయావు.


నేననలేదు
ఆడవాళ్ళింతే.
మరోసారి అన్నావంటే,
నా చేతి రుచి చూస్తావు.
ఏవిటి నీ చేతిని
కూడా ఇస్తావా నువ్వు?


ఆఁ. నువ్వు
కావాలంటే...



FIND THE HIDDEN WORDS

A	E	R	T	G	D	G	M	A	N	G	H	J	P
T	E	R	R	O	L	E	N	E	S	D	F	J	A
G	H	H	M	H	F	R	J	U	K	L	G	A	R
R	E	D	I	A	R	D	N	I	M	G	L	D	L
G	H	J	T	B	N	C	O	R	V	X	U	V	E
M	U	F	K	P	A	S	T	Q	P	T	G	U	G
M	A	N	T	C	M	N	L	R	D	G	G	H	J
A	F	J	U	A	O	N	E	U	R	A	A	L	U
C	V	V	J	G	H	K	E	I	K	L	U	Y	J
Q	W	O	G	R	F	Z	T	X	Z	D	C	B	M
B	R	O	E	H	T	S	T	T	H	O	M	A	S
Y	U	H	E	F	G	M	G	U	G	J	U	I	O
R	E	D	B	L	U	E	G	R	E	E	N	H	N
R	N	B	F	B	M	K	L	U	R	F	O	P	H
I	U	Y	G	D	D	T	G	H	W	S	D	R	J



1. Master of Darkness
2. G-Man's Power Supply
3. The Hero
4. G-Man's Companion
5. The machine that stole childrens mind
6. Terrolene's suit is made of this
7. Suryaraj's rank in the army
8. G-man's power beams
9. The Water Monstor
10. The school where the major teaches
11. What the major teaches at school
12. The villian who stole childrens minds




POWER SUPPLY FOR 

Visit: www.parleproducts.com

PARLE

CROSSWORD



Across

1. Suryaraj teaches in this school ______________
2. Terrolene has an army of evil ______________
3. Power supply for G-man ______________

Down

1. The desert where the gateway to other dimensions is _________
2. G-man goes in search of the other ______________
3. G-man goes through the portal to enter into a parallel _________
4. Major Suryaraj was in the Indian ______________







PARLE

పాపిన్స్‌లోని మహిమగల ఫ్లేవర్లని ఉపయోగించి ఈ చిత్రానికి జీవం పోయండి

బ్లాక్ కరెంట్

అరటి పండు

ఆపిల్

మామిడి

స్ట్రాబెర్రీ

బ్లాక్ కరెంట్

నిమ్మ

ఆపిల్

ఆపిల్

నిమ్మ

నిమ్మ

నిమ్మ

బ్లాక్ కరెంట్

బ్లాక్ కరెంట్

బ్లాక్ కరెంట్

జామ

జామ

జామ

జామ

జామ

మామిడి


జామ


స్ట్రాబెర్రీ


నిమ్మ


అరటి పండు


మామిడి


బ్లాక్ కరెంట్


నారింజ


ఆపిల్

గోలీ రెయిన్‌బో









www.parleproducts.com

సమయాభావం కారణంగా ఈ సంవత్సరం విజేతలైన బాలచిత్రకారులను చెన్నయ్‌కి పిలిపించి, వారిచేత బాలల రచనలకు చిత్రాలు వేయించలేకపోయాం. బహుమతులకు ఎంపికయిన ఆరు చిత్రాలను ఇక్కడ ప్రచురిస్తున్నాం. మొదటి బహుమతి రూ. 300, రెండవ బహుమతి రూ. 250, మూడవ బహుమతి రూ. 200, మూడు ప్రోత్సాహక బహుమతులు. ఒక్కొక్క దానికి రూ. 150.

విజేతలకు హృదయపూర్వక అభినందనలు!





నీహా అడిగా,
బెంగుళూరు





ప్రీతి ఎం. షేట్,
బెంగుళూరు





రాగిణి రవి,
కోయంబత్తూర్



వేసవి శనివారం



శ్రద్ధా మహాదిక్,
బెంగుళూరు

హాయిగా కలలు కంటూ నిద్రపోయాక, మగతగా కళ్ళు తెరిచాను. ఆ కలలో ఎందుకో మరి అందరూ బద్ధకంగా కనిపించారు. ఆ కలకూ నేను చదివిన 'హారీ పాటర్'కూ ఏదో సంబంధం ఉందని మాత్రం తెలుస్తోంది. అంతకు మించి మరేదీ గుర్తులేదు. ఆ శనివారాన్ని ఎంత సరదాగా గడపాలో ఆలోచిస్తూ పడక నుంచి లేచాను.

స్నానం గదిలోకి వెళ్ళి టూత్‌బ్రష్‌ను తీసుకోబోతూ దానికి అతికించి ఉన్న చిన్న కాగితం ముక్కను తీసి చదివాను. ''శ్రద్ధా, మేమొక ముఖ్యమైన పనిమీద అర్జంటుగా వెళుతున్నాం. డైనింగ్ టేబుల్ దగ్గరికి వెళ్ళి చూడు-అమ్మ.''

నేను ఆదుర్దాగా డైనింగ్ టేబుల్ దగ్గరికి వెళ్ళి చూశాను. అక్కడో పెద్ద ఉత్తరం కనిపించింది. ఆరోజు నేను చేయవలసిన పనుల జాబితా అది. సరదాగా గడపాలనుకున్న వేసవి శనివారం కల కరిగిపోసాగింది. మొదటి పని వాషింగ్ మెషీన్ ద్వారా బట్టలు ఉతకడం. హడావుడిగా మురికి బట్టలన్నిటినీ తీసి మెషీన్‌లో వేసి స్విచ్ ఆన్ చేశాను. అన్నీ సరిగ్గానే జరిగాయి, ఉన్నట్టుండి మెషీన్ వింత శబ్దం చేస్తూ నీళ్ళను వెలికి చిమ్మేసింది.

ఏం చేయడానికీ తోచక నా స్నేహితురాలిని రమ్మని ఫోన చేద్దామని రిసీవర్ అందుకున్నాను. నేను డయల్ చేసేసరికి లైను కట్టయిపోయింది. కాని అంతలో నాకు కొద్దిగా పరిచితమైన వింత కంఠస్వరం నన్ను డాబా మీదికి వెళ్ళమని ఆదేశించింది. ఉలిక్కిపడి కాస్త కంగారు పడుతూ రిసీవర్‌ను పడేస్తున్నట్టు దాని స్థానంలో ఉంచాను. కంఠస్వరం ఎవరిదై ఉంటుందా అని ఆలోచిస్తున్నంతలో టెలివిజన్ నుంచి వింత శబ్దంతో భయంకరమైన రెండు



పెద్ద పెద్ద కళ్ళు కనిపించి వెనువెంటనే అదృశ్యమయ్యాయి.

సరే, వాటన్నిటినీ పట్టించుకోకుండా 'శాండ్‌విచ్' తయారు చేయడానికి వంటగదిలోకి వెళ్ళాను. ఆ పని పూర్తయ్యేలోగా మళ్ళీ అదే కంఠస్వరం. ఇప్పుడు ఫోన

నుంచి కాదు; పక్కనే ఉన్న తమ్ముడి గదిలోని మ్యూజిక్ సిస్టమ్ నుంచి. ఇప్పుడు మాత్రం కాస్త భయపడ్డాను. ఆ కంఠస్వరం ఆదేశించినట్టు డాబా మీదికి ఎందుకు వెళ్ళాలి? అనుకుంటూనే, నిదానంగా బాల్కనీ మెట్లెక్కాను.

తలుపు తెరవగానే అక్కడ ఒక చచ్చిన కాకి. దాని ఒళ్ళంతా పసుపు కుంకుమలు. కాకికి రెండు వైపులా పుర్రెలు. చుట్టూ రకరకాల ఎముకలు. లేత ఎండలో ఆ దృశ్యాన్ని చూసి దిగ్భ్రాంతితో అక్కడే నేలకు ఒరిగి అలాగే స్పృహ కోల్పోయాను.

అలా ఎంతసేపు ఉన్నానో ఏమో తెలియదు. కాలింగ్ బెల్ శబ్దం వినిపించడంతో కళ్ళు తెరిచాను. వెళ్ళి తలుపు తెరిచి చూస్తే అక్కడెవరూ కనిపించలేదు. చుట్టు పక్కల పరిశీలించి చూశాను. అందమైన ఓ ప్యాకెట్, దాని మీద నా చిరునామా కనిపించింది. మెల్లగా చేతిలోకి తీసుకున్నాను. అందులో ఇంకేమైనా వుందో ఏమో అన్న అనుమానంతో ప్యాకెట్‌ను మెల్లగా తెరిచాను. ఆశ్చర్యం. అందులో 'నాన్సీ డ్రూ అండ్ ది బ్లూ బియర్డ్ రూం' అనే అందమైన పుస్తకం కనిపించింది. పరీక్షగా చూడగా, తొలిపేజీలో 'శ్రద్ధకు... ఎం ఆర్ ఎక్స్ నుంచి' అని ఉంది.

చదవడం అంటే మహా ఇష్టం గనక, ఆ పుస్తకాన్ని తీసుకుని శరవేగంతో స్టడీ టేబుల్ దగ్గరికెళ్ళి కూర్చుని అప్పటికప్పుడే చదవడం మొదలుపెట్టాను. సైకోల గురించీ, హంతకుల గురించీ వివరించే పుస్తకం అది. ఏదో అలికిడి అయ్యి తలెత్తి చూస్తే, కిటికీ తెరలకు ఆవల మూడు ఆకారాలు వెళ్ళడం లీలగా కనిపించింది. లేచి హడావుడిగా వెళ్ళి తలుపు తెరిచి చూశాను. అమ్మ, నాన్న, అన్నయ్య అదోలా నవ్వుతూ కనిపించారు.

ఆ రోజు జరిగిన వాటినన్నిటినీ తలుచుకుంటున్నప్పుడు హఠాత్తుగా నా మనసులో తోచింది, 'ఈ రోజు ఏప్రిల్ ఫూల్స్ డే' అన్న విషయం. ఆ తరవాత ఒక్కొక్కటిగా అన్నీ అర్థమైపోయాయి. మా నాన్న ఒక డాక్టర్. చచ్చిన కాకి, పుర్రెలు... ఆయన పనే అయ్యి వుంటుంది. మా అన్నయ్య తెలివైన మెకానిక్. టెలిఫోన్ స్వరాలు, టీవీ దృశ్యాలు అతడు సృష్టించినవే.



వాళ్ళకు నేను గట్టిగా బుద్ధి చెప్పాలనుకున్నాను గాని, ఆ తరవాత అన్నిటినీ సరదాగా తీసుకున్నాను.

వార్తలలో బాలలు

పుస్తక ఒప్పందం



కావ్యా విశ్వనాథన అనే ఒక టీనేజ అమ్మాయితో రెండు నవలలు రాయించడానికి ఒక అమెరికన్ ప్రచురణ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. కావ్య తల్లిదండ్రులు అమెరికాలో స్థిరపడిన భారతీయులు. ప్రచురణ సంస్థ ఈమెకు అడ్వాన్స్‌గా 5,00,000 అమెరికన్ డాలర్లు అంటే 2.2 కోట్ల రూపాయలు చెల్లించింది. పుస్తకం ప్రచురించబడ్డాక 'రాయల్టీ' విడిగా వస్తుంది. మొదటి నవల వ్రాతప్రతి ఇప్పటికే ప్రచురణ కర్తకు అందిందని కూడా వార్త వెలువడింది. కావ్య ఇంతవరకు తన స్కూల్ మేగజైన్‌లోనూ, స్థానిక పత్రికలలోనూ కథానికలు మాత్రమే రాసింది. నవలల జోలికి పోలేదు. బహుశా పుస్తకరచన ఒప్పందంలో అతిపెద్ద మొత్తం పుచ్చుకున్న టీనేజ్ రచయి(త్రి)త కావ్యావిశ్వనాథన్ అని చెప్పవచ్చు.

భారతదేశపు బాలమేధావి

స్టార్ వరల్డ్ టీవీ ఛానల్ ఇటీవల బ్రిటానియా ఇండియాస్ చైల్డ్ జీనియస్ షో నిర్వహించింది. యాంకర్ సిద్ధార్థ బాసు నిర్వహించిన ఈ క్విజ కార్యక్రమంలో విజ్ఞాన సర్వస్వంలో చోటు చేసుకున్న వివిధ దేశాలు, ప్రజలు, ముఖ్యమైన చారిత్రక ఘట్టాలు మొదలైన వాటిని గురించి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పి అద్భుతమైన ప్రతిభను కనబరిచాడు చెన్నయ్ విద్యార్థి పదమూడేళ్ళ అశ్వత రవీంద్రనాథ్.



అందుకే ఆ విద్యార్థిని భారతదేశపు బాలమేధావి (ఇండియాస్ చైల్డ్ జీనియస్) బిరుదంతో సత్కరించారు. "వినోదం కోసం ఏం చదువుతావు?" అని అడిగితే అశ్వత, "ఐజాక్ అసిమోవ్ సైన్స్ ఫిక్షన్ చాలా ఇష్టం," అంటాడు. అయితే, ఈ విద్యార్థి ఎక్కువ సమయం కంప్యూటర్ 'కంట్రోల్స్' ముందు కూర్చుని ఉంటాడు. ఇతనికి టెన్నిస్ అంటే అభిమానం; స్వయంగా టెన్నిస్ ఆడుతాడు.

పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:



రామాపురంలో నివసించే పీతాంబరం భవానీదేవి భక్తుడు. రామాపురానికి సమీపంలో ఉన్న భవానీ దేవి గుడిలో ఉత్సవాలు ఆరంభమయ్యాయి. పీతాంబరం మొక్కు చెల్లించడానికి తన భార్య, కూతురితో కలిసి గుడికి బయలుదేరాడు. గుడి ఏటికి ఆవలి తీరంలో ఉంది. గుడికి చేరాలంటే నది దాటి వెళ్ళాలి. వాళ్ళు నదీ తీరం చేరేసరికి అక్కడొక పడవ సిద్ధంగా ఉండడం చూశారు.

"నది దాటించడానికి ఎంత తీసుకుంటావు?" అని అడిగాడు పీతాంబరం పడవవాణ్ణి. "మనిషికి ఒక రూపాయి, బాబూ," అన్నాడు పడవవాడు.

"చాలా తక్కువే! ఆ మొత్తంతో ఎలా బతుకుతున్నావు?" అని ఆశ్చర్యంతో అడిగాడు పీతాంబరం. పడవవాడు గుంభనగా నవ్వి ఊరుకున్నాడు.

పీతాంబరం కుటుంబంతో పడవలోకి ఎక్కి ఆవలితీరంలో దిగి, పడవవాడికి మూడు రూపాయలు చెల్లించి గుడికి వెళ్ళాడు.

పడవవాడికి ఈ తక్కువ మొత్తం ఎలా లాభసాటిగా ఉందో, అతడెలా దాంతో బతుకు బండిని లాగుతున్నాడో ఆలోచించండి. 100 150 పదాలకు మించకుండా చక్కని ముగింపు రాసి, మంచి పేరు పెట్టి మాకు పంపండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: నవంబర్ 30, 2005

పేరు ______________________ వయస్సు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ____________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

________________________________ పిన్‌కోడ్ ____________

తల్లి/తండ్రి సంతకం

విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097



గురువు బాధ్యత

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో, బోధిసత్త్వుడు తక్షశిలా నగరంలో ఒక గొప్ప శిల్పాచార్యుడుగా జన్మించాడు.

తక్షశిలా నగరపు శిల్పాచార్యుడి ఖ్యాతి విని కాశీరాజు తన కుమారుణ్ణి కూడా విద్యాభ్యాసానికిగాను, ఆయన వద్దకు పంపటం మంచిదని నిర్ణయించాడు.


రాజు, తన కుమారుడికి ఒక జత ఆకు జోళ్ళూ, ఒక తాటాకు గొడుగు మాత్రం ఇచ్చి, ''నువ్వు తక్షశిలా నగరానికి వెళ్ళి, అక్కడి శిల్పాచార్యుడి వద్ద విద్యాభ్యాసం చేసి, విద్య పూర్తికాగానే తిరిగిరా! ఆయనకు గురుదక్షిణగా ఇవ్వటానికి వెయ్యి వెండి కాసులు వెంట తీసుకుపో,'' అన్నాడు.

రాజకుమారుడు తండ్రి ఆజ్ఞ ప్రకారం ఒంటరిగా బయలుదేరి, వెయ్యి కాసులుగల మూట మోస్తూ, ఏ చెట్టు కిందనో విశ్రమిస్తూ, నానా అగచాట్లు పడి, తక్షశిల చేరాడు. అక్కడ అతను శిల్పాచార్యుణ్ణి దర్శించి, తాను వచ్చిన పని చెప్పి, ఆయనకు వెయ్యి వెండికాసులూ గురుదక్షిణగా ఇచ్చి, ఆయన వద్ద విద్యాభ్యాసం ప్రారంభించాడు. అతడి శిల్పవిద్య బాగానే సాగింది. అతడి తెలివి తేటలకు గురువు చాలా సంతోషించాడు.

కొంతకాలం గడిచింది. గురుశిష్యులు ప్రతి ఉదయమూ ఊరి వెలుపల ఉన్న నదికి వెళ్ళి స్నానం చేసి వస్తూండేవారు. ఒకనాడు వారు స్నానంచేసే సమయంలో, ఒక ముసలమ్మ కొన్ని నువ్వులు తెచ్చి, నీటిలో కడిగి శుభ్రం చేసి, నది ఒడ్డున వస్త్రం పరిచి, దాని మీద ఆరబోసింది.

రాజకుమారుడు నువ్వులను చూసి, చప్పున స్నానం ముగించి ఒడ్డుకు వచ్చి, ముసలావిడ పరధ్యానంగా ఉన్నట్టు కనబడిన సమయంలో, గుప్పెడు నువ్వులు తీసి నోట పోసుకున్నాడు.

అయితే, ముసలమ్మ ఇది గమనించింది, కాని ఏమీ అనలేదు.



వు ర్నాడు కూడా అలాగే జరిగింది. వు ఱ్ఱీ వు సిలవ్ము చూసీ చూ డనట్టు వు ర్ర కున్నది. వ్రూ డోనాడు కూడా అలాగే జరిగింది. కుఱ్ర వాడి దొంగబు ద్ధి చూసీ వు సిలవ్ముకు కోపం వచ్చింది.

అమె, శిల్పాచార్యుడు స్నానం వు గించి ఒడ్డు కు రాగానే, "చూ డండి, వ్రూ డు రోజు లు గా వీ శిష్యుడు నా వ్రమ్యాలు అపిహరించి తింటు న్నాడు . వ్రమ్యాలు పొయూ యు ని నాకు విచారం లేదు గాని, అతను దొంగబు ద్ధులు అలవర్ను చు కోవటం అతనికీ వు ంచిది కాదు , వీ కీర్తికీ వు ంచిది కాదు . ఇలా ఎన్నడూ చేయు కుండా శిఒించండి," అన్నది.

ఇంటికి వెళ్ళగానే శిల్పాచార్యుడు, రాజ కువూ రు డి చేతు లు గట్టిగా పిట్టుకోవు ని మిగిలిన శిష్యులకు చెప్పి, అతడి వీపు మీద బెత్తంతో మూడు దెబ్బలు కొట్టి, "కూడని పని చేసీనందు కు, నీకిది శి´! ఇక ఎన్నడూ చెయ్యకు," అన్నాడు.

రాకువూ రు డికి గు రు మాఖీు ద పిట్టరాని ఆగ్రహం వచ్చింది. అయి తే, అతను కాశీ రాజ్యం పొలిమే రల లోపిల రాజకువూ రు డు గాని, ఇక్కడ సావూ న్య వ్యక్తి. దండించే అధికారం గు రు మాఖున్నది.

"నేను రాజునయ్యా క, ఈ దు ర్మార్గ ణ్ణి ఏదో వు షి వీ ద కాశీరాజ్యానికి పిలిపించి, తప్పిక ప్రాణాలు తీస్తాను !" అని రాజకువూ రు డు అక్కసు కొద్దీ వు నసు లో గట్టిగా శపిథం చేసు కున్నాడు .

కాలక్రవూ న రాజకువూ రు డి చదు వూ పై ర్తయి ంది. అతడు కాశీకి తిరిగి వెళ్ళిపోతూ గు రు మాఖు నవు స్కరించి, అయు న ఆశీర్వాదం పొందాడు .

తర్వాత అతను గు రు మాఖో, "ఆర్యా, నేను రాజునయ్యా క తవు రు ఒకసారి తప్పిక కాశీనగరానికి దయు చెయ్యా యలి. అప్పుడు నేను తవు రిని యు థోచితంగా సత్కరిస్తాను ," అన్నాడు .

శిష్యుడి ఆహ్వానానికి గు రు మాఖాలా సితో షించి సరేనన్నాడు .

కాశీరాజ్యానికి తిరిగి వెళ్ళిన కొంత కాలా నికి రాజకువూ రు డు రాజ్యాభిషిక్తుడయ్యా యడు . ఒకనాడతనికి తన గు రు మాఖిషియు ం జ్ఞాపికం వచ్చింది. వెంటనే అతడు ఒక నౌకరును పిలిచి, "నువ్వు తక్షశిలా నగరం వెళ్ళి, శిల్పా చార్యుణ్ణి కలు సు కుని, ఆయు నకు ఈ ఆహ్వాన పిత్రిక అందజెయ్యి య!" అన్నాడు .

శిల్పాచార్యుడు ఆహ్వానం అందు కుని కూడా వెంటనే బయు లు దేరలేదు . రాజు

సింహాసనం ఎక్కిన మోజులో వుంటాడు. రాజ్యభారం ఎలాంటిదో తెలిసివచ్చాక చూద్దాం అనుకున్నాడు.

ఆ ప్రకారమే శిల్పాచార్యుడు కొంతకాలం గడిచాక, కాశీనగరానికి వెళ్ళి, రాజప్రాసాదంలో తన శిష్యుణ్ణి చూడబోయాడు. రాజుగారి గురువు వచ్చాడని సభాసదులు శిల్పాచార్యుడికి చాలా మర్యాద చూపించి, ఉన్నతాసనం ఇచ్చారు.

గురువును చూసిన క్షణం నుంచీ రాజుకు పాత పగ జ్ఞాపకం వచ్చి కోపం పొంగిపోతున్నది. అతడు మాటల మధ్యలో గురువుకేసి తీక్షణంగా చూస్తూ, ''ముష్టి నువ్వులు పిడికెడు తిన్నందుకు శిక్షించిన వాణ్ణి, చేతికి అందినప్పుడు చంపకుండా వదిలిపెడతారా?'' అని అడిగాడు.

సభలో ఇంకెవరికీ అర్థంకాకుండా, శిల్పాచార్యుడికి చావుభయం కలిగించి, తరవాత వీలు వెంట ఆయనను చంపుదామని రాజు ఉద్దేశించాడు.

అయితే, రాజు అనుకున్నట్టు శిల్పాచార్యుడు బెదరలేదు. పైపెచ్చు ఆయన ఈ విధంగా రాజు రహస్యం బయటపెట్టేశాడు:

''ఓ రాజా! నువ్వు నా దగ్గిర శిష్యుడివిగా, నా బాధ్యత కింద వున్న సమయంలో నీ తాహతుకు తగనిపని చేశావు. శిష్యుడి దుష్ప్రవర్తనను దండించి, సన్మార్గంలో పెట్టటం గురువు విధి. నిన్నానాడు నేను దండించి వుండకపోతే, నువ్వీపాటికి కాశీరాజ్యానికి రాజుగా వుండటానికి మారుగా, దొంగవై. మహాబుద్ధిమంతులైనవారు, తప్పుచేసినప్పుడు దండించిన వారిపైఎన్నడూ ఆగ్రహం చెందరు, కృతజ్ఞత చూపుతారు!'' అన్నాడు శిల్పాచార్యుడు.

అసలు విషయం సభవారందరికీ తెలిసిపోయింది. రాజుకు అవమానం అయింది. అతడు సింహాసనం దిగి గురువు కాళ్ళపైబడి, ''మహానుభావా, మళ్ళీ తప్పుదారిన పడిన నా మనస్సును సరి అయిన దారిన పెట్టావు. కృతజ్ఞుణ్ణి!'' అన్నాడు.

రాజులో వచ్చిన మంచి మార్పుకు, సభాసదులతోపాటు గురువు కూడా ఎంతగానో ఆనందించాడు. రాజు కోరికపై శిల్పాచార్యుడు తన కాపురం తక్షశిల నుంచి కాశీకి మార్చి, ఆస్థాన ఆచార్యుడుగా వుంటూ, రాజును సరి అయిన మార్గాన నడిపించాడు.



జరిగిపోయిన పొరబాటు

ప్రతాపిరాయ్పు ఢు అనే జవీ ందార్ర , సూర్యభూపితి అనే మరొక జమీందారు కుమార్తె అనంతలక్ష్మి అనే ఆమెను వివాహమాడాడు. ప్రతాపరాయుడి జమీకన్న, సూర్యభూపతి జవీ లో వు రొక యూ భ్యై గ్రావూ లు అధికంగా పుూడేవి. వివాహిం జరిగినప్పిటి న్రు ంచి అనంతల్మికి, తన్రు తక్కువ స్థాయ్పు జవీ ందార్ర న్రు వివాహి వూ డానన్న అసింత ప్తీ వు న్సు లో వ్రె ధ్రు లు తూ ండేది. ఆ కారణంగా, భర్తన్రు సూ టీపొటీ వూ టలతో దెప్పీ పొడ్రు స్తూ, దివాణంలో చిన్నా పేద్ద ఉద్యోగ్రు లందరిచేతా చాటు వూ టృ గా గయ్యా ళి జవీ ందారిణి అనిపీంచ్రు కునేది. ప్రితాపిరాయ్పు ఢు వూ త్రం భార్య గయ్యా ళితనాన్ని పిట్టీ పిట్టనట్ట్ను చూ స్తూ ండేవాడ్రు .

వాళ్ళ వివాహానికి యాభై ఏళ్ళు నిండినై. ఆ రోజు ఉదయానే ఇద్దరూ గుర్రపుబగ్గీలో దాపులనున్న కొండ ప్రాంతానికి వెళ్ళి, అక్కడవున్న చెట్టుచేమల్నీ, ఆ చుట్టు పక్కల మేస్తున్న పిశు మణ వు ందలన్రూ చూసీ ఆనందించ సాగార్ర . ఉన్నట్ట్నండి అనంతల్మి, భర్తకు, అక్కడ గొర్రెల వు ందలో మన్న ఒక పోటేలు న్రు చూ పిత్తూ , ''వు న వివాహానికి యూ భైఏళ్ళ్ళ నిండిన శ్రు భ సివు య్రు ంలో, ఆ పోటేలు న్రు కోయ్పు ంచి దివాణంలో అందరికీ విందు భోజనం ఏర్పాటు చేద్దాం,'' అన్నది.

అందు కు ప్రితాపిరాయ్పు ఢు అయ్పు ష్టింగా తలపింకిస్తూ, ''యూ భైఏళ్ళ నాడ్రు జరిగి పొయ్పు న పొరబాటు కు, ఈ రోజు ఆ పోటేలు న్రు శి ంచడం ఎందు కు?'' అన్నాడు .





'మామిడి పళ్ళ పండుగ'

మనదేశంలో జరుపుకునే పండుగలకూ, ఆయా ప్రాంతాలలో జరిగిందని చెప్పుకునే పూర్వగాథలకూ సంబంధం ఉంది. కారైక్కాల్ అమ్మయార్‌గా ప్రసిద్ధిగాంచిన పునిదవదికీ, తమిళనాడు లోని 'కారైక్కాల్' పట్టణంలో యేటా నాలుగు రోజుల పాటు జరిగే 'మామిడి పళ్ళ పండుగ'కూ సంబంధం ఉంది. శివభక్తురాలైన పునీదవది గౌరవార్థం ఈ పండుగ జరుపుతుంటారు. శివభక్తి తత్పరులైన 63 మంది నాయన్మార్లలో కారైక్కాల్ అమ్మయార్ ఒక్కరే మహిళ కావడం విశేషం.

ధనికవర్తకుడైన పరమ దత్తన ధర్మపత్ని పునీదవది. ఆమె పరమ శివభక్తురాలు. ఒకనాడు ఆమె భర్త అరుదైన రకానికి చెందిన రెండు మామిడిపళ్ళు తెచ్చాడు. ఆ రోజే ఒక శివభక్తుడు వాళ్ళ ఇంటికి అతిథిగా వచ్చాడు. పునీదవది అతనికు భక్తిశ్రద్ధలతో భోజనం పెట్టి, ఒక మామిడి పండును తినడానికి ఇచ్చింది. ఆ సమయంలో భర్త ఇంటివద్ద లేడు. అతను వచ్చి భోజనానికి కూర్చుని ఒక మామిడి పండును తిన్నాక, తాను తెచ్చిన రెండో మామిడి పండును అడిగాడు. పునిదవది పూజగదిలోకి వెళ్ళి శివుణ్ణి ప్రార్థించగా అతడు మామిడి పండును ప్రసాదించాడు. దానిని రుచి చూసిన వర్తకుడు ఇది తాను మొదట తిన్న దానికన్నా చాలా రుచిగా ఉండడంతో ఇది ఎక్కడిదని ఆరా తీశాడు. అది శివప్రసాదమని పునీదవది చెప్పింది. అది జరిగింది తమిళ ఆణిమాసం పౌర్ణమి నాడు.



దానికి గుర్తుగానే ఇవాళ కూడా యేటా 'ఆణి' మాసం పౌర్ణమినాడు కారైక్కాల్‌లో శివుడు స్వీకరించి, ఆశీర్వదిస్తాడన్న విశ్వాసంతో భక్తులు వీధుల్లో మామిడి పళ్ళను ఉంచి ప్రార్థనలు జరుపుతారు.



విష్ణు కథ


బుద్ధుని ఆగమనానికి కపిలవస్తు నగరం స్వాగతశోభతో వెల్లివిరిసింది. ప్రపంచానికి జ్యోతిగా నిలిచిన బుద్ధదేవుడు తమ నగరానికి చెందినవాడైనందుకు పౌరులు పొందుతున్న ఆనందానికి అవధులు లేవు. తమకు ఏలిక కావలసిన రాకుమారుడు, సర్వమానవాళి మానవతకు చక్రవర్తి అయినందుకు పొంగిపోతూ నిండు హృదయాలతో దారి పొడవునా పుష్పాలు పరిచారు.

కుమారుణ్ణి ఆలింగనం చేసుకోవడానికి వృద్ధుడైన శుద్ధోదన మహారాజు పితృహృదయం తహతహలాడుతున్నది.

బుద్ధుడు వస్తున్నాడు. అర్ధనిమీలిత నేత్రాలతో, శిరస్సు వంచని గంభీరగమనంతో, నిశ్చల శాంతవదనంతో కరుణామూర్తిగా వస్తున్న అతని వెనుక, ''బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి,'' అనే వాక్యాలతో అసంఖ్యాక జనసందోహం చేస్తున్న ధ్యానం, గంభీర సముద్ర ఘోషలా వినవస్తున్నది.

యశోధర, రాహులుడు, శుద్ధోదనుడు రాజప్రాసాదం సోపానాలు దిగి ఎదురు చూస్తున్నారు. చెన్నుడు ప్రాంగణం ముందుకొచ్చి నిల్చుని ఆనందాశ్రువులు రాల్చుతూ ఎదురు చూస్తున్నాడు.

బుద్ధుడు భిక్షాపాత్ర పట్టుకొని రాజప్రాసాదాన్ని చేరుకున్నాడు. రాహులుడు పరుగున వెళ్ళి తండ్రిపాదాలపై మోకరిల్లాడు. యశోధర చిరకాలానికి కనిపించిన భర్త ప్రసన్నవదనాన్ని తదేకంగా చూస్తూ, అలాగే అతని ముందు మోకరిల్లింది. అతని పాదాలపై తలవాల్చి కన్నులతో అద్దుకొన్నది. ఆమె కళ్ళలోని మంచి




ముత్యాల్లాంటి బాష్పజలం బుద్ధుని పాదాలను కడిగింది.

బుద్ధుణ్ణి ఆలింగనం చేసుకోవాలని చేతులు చాచివచ్చిన శుద్ధోదనుడు, అతని పరివ్రాజక రూపాన్నీ, భిక్షాపాత్రనూ చూసి అలాగే మతిపోయి నిశ్చేష్టుడైపోయాడు. ఆ వృద్ధరాజు మనస్సు భిక్షువుగా వచ్చిన కుమారుణ్ణి చూసి విలవిలలాడిపోయింది, కన్నీరు కారింది. ఆలింగనానికి చాపిన చేతులు చలనం లేకుండా అలాగే ఆగిపోయాయి.

"నాయనా! రాకుమారా! సిద్ధార్థా! గౌతమా! కుమారా! ఏమిటిది? ఏమిటిది?" అంటూ శుద్ధోదనుడు పిచ్చివాడిలాగ ఎలుగెత్తి వాపోతూ అలాగే కూలబడిపోయాడు, మూర్ఛపోయాడు.

బుద్ధుడు తండ్రి తలను ఒడిలో పెట్టుకొని, తన కాషాయ ఉత్తరీయంతో వీవన విసిరాడు. కుమారుని స్పర్శతో శుద్ధోదనుడు తెప్పరిల్లాడు. "తండ్రీ! ప్రణామములు! నేను సిద్ధించిన అర్థముగలవాడిగా సిద్ధార్థుడినై వచ్చాను!" అని అంటున్న బుద్ధుని మాటలు అమృతంలాగ వినిపించాయి. అతని అరమోడ్పు కన్నులు వెన్నెల జల్లుతున్నవి. బుద్ధుని ముఖంలో దివ్యతేజస్సు కనిపించింది, అనిర్వచనీయమైన ప్రభావమేదో శుద్ధోదనుణ్ణి ఉత్తేజితుణ్ణి చేసింది. అశాంతి నుండి శాంతికి, చీకటి నుండి వెలుగుకు, భ్రమ నుండి సత్యానికి తీసుకువెళ్ళింది. బుద్ధం శరణం గచ్ఛామి! అనే మాటలు చెవుల్లో మారుమ్రోగుతున్నాయి. శుద్ధోదనుడు అదే అంటున్నాడు. రాహులుడు కూడా అలాగే పలుకుతున్నాడు. ప్రజానీకం అలాగే ఘోషిస్తున్నది. యశోధర కన్నులు మూసుకొని, గుండెపై చేతులుంచుకొని ధ్యానముద్రలో 'బుద్ధం శరణం గచ్ఛామి' అని జపిస్తున్నది.

అప్పుడు బుద్ధుడు రాహులుడి తల నిమిరి, "కుమారా! నీవు కూడా బుద్ధుడివై ధర్మాన్ని, సంఘాన్ని అనుసరిస్తూ మానవతకు సార్థకత చేకూరుస్తావని ఆశీర్వదిస్తున్నాను! బుద్ధుడంటే ఎవరో తెలుసా? నీవనుకున్నట్టుగా, నేను మాత్రమే బుద్ధుడిని కాను! ఉత్తమ ధర్మాలను, అహింసను ఆచరించే వారందరూ బుద్ధులే! బుద్ధత్వమే మహత్వం! బుద్ధత్వం పొందిన మానవుడే బుద్ధుడు. అటువంటి మానవజన్మను సార్థకం చేసుకున్న బుద్ధుడే ఈ లోకానికి కావలసినవాడు, జీవకోటికి శరణ్యం! బుద్ధులు ఉపదేశించిన ధర్మాలే మానవాళికి నిజమైన శాంతినిస్తాయి.



ధర్మమే లోకానికి శరణ్యం! బుద్ధులతో కూడిన సంఘమే ఈ జగత్తుకు శరణ్యం!'' అని చెప్పాడు.

యశోధర కనులు విప్పి బుద్ధుణ్ణి నిశ్చలంగా చూస్తూ, ''స్వామీ! నన్ను మీ కు భి'గా సమర్పించుకుంటున్నాను. ఇంత వరకు నేను గృహిణిని. ఇప్పుడు నేను మానవ ...వా ధర్మానికి అంకితమవుతున్న పరివ్రాజికను. మీ అడుగు జాడల్లోనే జీవించడం నా ధర్మం. స్త్రీలకు బౌద్ధసంఘంలో అర్హతను, స్థానాన్ని ప్రసాదించండి!'' అని అర్థిస్తూ భక్తితో ప్రణమిల్లింది.


ఆవిధంగా యశోధర బౌద్ధధర్మాన్ని స్వీకరించిన మొదటి మహిళ అయింది.

ఆనందబాష్పాలు కార్చుతూ, తనను ఒక పెన్నిధిగా, దేవుడిగా ఆరాధనా భావంతో చేతులు జోడించి ఉన్న చెన్నుడిని బుద్ధుడు చూసి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ ండగా, చెన్నుడు నమస్కరించబోతూంటే వారిస్తూ బుద్ధుడు, ''చెన్నా! ఎంత గొప్పవారై పోయినప్పటికీ పిన్నలే పెద్దలను గౌరవించాలి, పూజించాలి. నువ్వూ నాకు ఇప్పటికీ పూజనీయుడివి. నన్ను ఈ కపిలవస్తు నుండి విశాల విశ్వంలోకి దాటించిన మిత్రుడవు నువ్వే కదా! నేను తెలుసుకొన్న సత్యాల్ని, ధర్మాన్ని చెప్పినంత మాత్రాన నన్ను భగవానుడని అనుకోవడం గాని, భగవానుడని ఆరాధించడం గాని, నేను ఇష్టపడను. వ్యక్తి ఆరాధన అనవసరమైనది. భగవానుడనే భావన కూడా అంతే! మానవధర్మాన్ని ఆచరించడమే కావలసినది!'' అన్నాడు.

బుద్ధుని మాటలకు చెన్నుడు అర్థిస్తున్నట్టుగా, ''బుద్ధభగవానుడు'' - అని అనుకోవడంలోనే మాకు ఎంతో తృప్తి, ధర్మాచరణపట్ల, సంఘానుమపట్ల అకుంఠిత భక్తి విశ్వాసాలు కలుగుతున్నవి. బలమైన అనుబంధాన్ని నిలుపుతున్నవి. కనుక, నిన్ను భగవానుడని ఆరాధనా భావంతో చూసుకోవడానికి, పిలుచుకోవడానికి మాకు గల స్వేచ్ఛను కాదనక అలాగే ఉండనివ్వు!'' అన్నాడు.

అప్పటినుంచి బుద్ధుడు బుద్ధభగవానుడుగా పిలువబడ్డాడు. బుద్ధదేవుడని పిలుచుకున్నారు. ఉత్తమ మానవుడే దేవుడు! అనే అర్థంగా బుద్ధుడు దానికి తటస్థంగా ఊరుకున్నాడు.

శాక్య వంశంలో కొద్దిమంది తప్పి అందరూ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు. బుద్ధుని ఆదేశాలను, ఉపదేశాలను ప్రచారం చేశారు,



భిస మ్మా గా వ్మా రార్ర . సివ్ స్తి సింపిదలన్ర సింఫ్రా నికి అర్పించార్ర .ాుపకు అంకిత వ్ర య్యా ్యర్ర .

తొలిన్ర ంచీ ప్రిత్యర్థిగా ఉన్న దేవదత్తుద్ర వ్మా త్రం స్పిర్థతో బౌద్ధధర్మాన్ని నిరసీస్తూ, బ్ర ద్ధ్రని వ్మా ర్గానికి వ్యతిరేకుల్తైన వారిని కూడగట్టుకొని వెళ్ళాడు.

కపిలవస్తు నగరం న్ర ండి బ్ర ద్ధ్రద్ర తిరిగ ప్రియ్మా ణవ్ర య్యా ్యద్ర . అతని అన్ర య్మా య్ర లతో, శిష్ర ్యలతో బాట్ర య్ర శోధర, రాహ్ర లుడు కూడా వెంట వెళ్ళారు.

ఆ తిర్ర గ్ర ప్రియ్మా ణంలో బ్ర ద్ధ్రద్ర సుజాత ఇంటికి భిక్షువుగా వెళ్ళాడు. సుజాత కువ్మా ర్ర ణ్ణి ఆశీర్వదించి బ్ర ద్ధ్రద్ర రాహ్ర ల్ర డితో, '' రాహ్ర లా! ఈ స్ర జాత్ర ద్ర నీకు తవ్ర ్మద్ర . వ్ర ర్ర ్నుహీత్ర ల్తై అష్తిత్వై సొద రులై వర్ణవిభేదాలకు అతీతమైన మానవ త్వాన్ని, వస్ర ధైక కుటుంబాన్ని ప్రపంచానికి ప్రిబోధించండి!'' అని చెప్పాద్ర .

స్ర జాత బ్ర ద్ధ్రని శిష్ర ్యరాలిగా య్ర శోధరకు తోద్ర కలిసింది. గ హిణ్ర ల్ర గా ఉంట్రూనే స్త్రీలు బౌద్ధ ధర్మాన్ని అవలంబించి, పిల్లలన్ర ఉత్తవ్ర వ్మా నవ్మా ల్ర గా తీర్చిదిద్దే వ్మా త వ్ర ూర్త్తుల్తైఉండాలని నారీలోకానికి బోధించి ధర్మసించాలనం చేయ్ర వలసిందని య్ర శోధర, స్ర జాతలకు ఆదేశించాద్ర .

బ్ర ద్ధ్రద్ర తన అన్ర వర్తుల్తైన శిష్ర ్యలందర్నీ ధర్మచక్ర సించాలనకు నల్ర దిక్కులకూ పింపించి, య్ర శోధరన్ర , రాహ్ర ల్ర ణ్ణి కపిల వస్తు నగరానికి వెళ్ళి వృద్ధుడైన శ్ర ద్ధోదన్ర డిని కనిపేట్ట్ర కొని, శాక్యవంశాన్ని ధర్మవ్మా ర్గాన నడపమని చెప్పి పంపాడు.

బ్ర ద్ధ్రద్ర ఒంటరిగా అరణ్యవ్మా ర్గం పట్టాడు. ఘోరారణ్యంలో, ఘోరాతి ఘోరుడై, క్రూరత్వానికి మారుపేరైన 'అంగ్ర శివ్మా లి' అనే దోపిడిదొంగ ఉన్నాద్ర . వ్ర న్ర ష్ర ్యల చేతి బొటనవ్రేళ్ళ్ర దండగా గుచ్చి మెడలో వేసుకు న్నాద్ర . ఆ బొటనవ్రేళ్ళ్ర అతనికి భయ్ర పిడి దాసోహిం అని ప్రాణాల్ర దక్కించ్ర కొన్న వారివీ, అతనిచేత చంపిబడిన వారివీన్ర .

తనకు భయ్ర పిడనివాడంట్రూ ఈ భ్రూవ్ర ్మద ఉండలేదనిపించ్ర కోవాలని అంగ్ర శివ్మా లి ఉద్దేశం.

దారిలో కొందర్ర గొర్రెల కాపిర్ర ల్ర బ్ర ద్ధ్రణ్ణి చూసి, ''స్వామీ! అటుగా వెళుతున్నారా? ఆ దారిన నలభ్తై య్మా భ్తైవ్ర ందికి తక్కువ సంఖ్యలో వెళ్ళడానికి ఎవరూ సాహసించర్ర . అక్కడ అతి భయంకరుడైన గజదొంగ

ఉన్నారు. ఒంటరిగా చిక్కినవారందరి ప్రాణాలూ తీస్తారు!" అన్నారు.

కాని బుద్ధుడు ఆ గొర్రెల కాపరుల హెచ్చరికలు లక్ష్యపెట్టకుండా అరణ్యంలో ముందుకు నడిచాడు.

ఒంటరిగా ఎదురుగా వస్తున్న బుద్ధుణ్ణి అంగుళిమాలి దూరం నుంచి చూశాడు. కాషాయ వస్త్రం కప్పి అతడేదో దాస్తున్నాడు.

అంగుళిమాలి భయంకరమైన రక్తపు మరకలతో తళతళ మెరుస్తున్న తన పెద్ద కత్తిని ఎత్తి ఝళిపిస్తూ, "ఎవరు నువ్వు? ఏమిటో దాస్తున్నావు దాన్నిలా ఇవ్వు!" అని ఆజ్ఞాపించాడు.


బుద్ధుడు చిరునవ్వుతో కావిగుడ్డ మాటున దాచిన భిక్షాపాత్రను తీసి అంగుళిమాలికి ఇచ్చాడు.

అంగుళిమాలి దాన్ని పట్టుకొని తిప్పి తిప్పి చూసి, "భిక్షాపాత్ర! నీవు బిచ్చగాడివైతే అయ్యావుగాని, నన్ను వెతుక్కుంటూ వస్తున్నట్టుగా వచ్చి, ఎదురు నిల్చి చిరునవ్వు చిందిస్తూ, నా చేతికి ఒట్టి చిప్ప అందించడానికి నీకెన్ని గుండెలు! నీకు భయం లేదా? నేనెవరో తెలుసా?" అన్నాడు.

"నువ్వు మనిషివి, నేను మనిషిని. ఎందుకు భయపడాలి?" అన్నాడు బుద్ధుడు.

"నువ్వు నాకు భయపడి, బుద్ధిగా నీ బొటన వ్రేలు ఇచ్చి ప్రాణాలు దక్కించుకొని ఇక్కడి నుంచి వెళ్ళు; లేదా ఇప్పుడే నిన్ను చంపుతాను; తర్వాత నీ బొటనవేలు తీసుకొని మాలలో కలుపుతాను!" అన్నాడు దొంగ.

"నువ్వు నన్ను చంపుతావు అంతే కదా! పుట్టిన ప్రతి ఒక్కరికీ ఎప్పుడో ఒకప్పుడు, ఏదో



ఒకలాగ చావుతప్పదు కదా! కావాలంటే ఇప్పుడే చంపిషాసింతోషింగా చావడానికి ఇష్టి పడు తు న్నాను . ఈ రోజు నన్ను చంపితామ్మా రేపిూరు మ్మా చస్తామూఅయ్యి తే, న మ్మా నాలాగ నిశ్చింతగా నమ్మాతూ వు త్యుమును స్వీకరించ గలవా? నేను ఏ ప్రాణికీ హాని కలిగించలేదు , అనే త ప్తితో ఆనందంగా, నీ కత్తికి తల ఒగ్గగలను , నీకు చావుదగ్గిర పిడినప్పుడు , నాలాగ ఆనందంగా ఉండగలవా? చెప్పు...!'' అన్నాడు బు ద్ధుడు .

ఆ వూ టలతో అంగు ళివూ లి తల తిరిగి పోయ్యిం ది. ఆలోచనలో పడ్డాడు . తాను చేసిన ఘో రాలన్నీ తలచు కొని భయ్యం తో కంపించి పోయాడు .తన పాపానికి ప్రాయు శ్చిత్తం లేదు ! వు హాపాపీ అయ్యి న తనను క్షవి ంచగలవాడు ఎవడు ? ఎవడా దయ్యూ శ్రీ మ్మా దొంగకు ఆవేద నలో బు ద్ధుడు స్ఫురించాడు . అదివరకు బు ద్ధుడి గు రించి ఎంతో విన్నాడు . మనిషిని, లేడిని, పామును , కప్పను ఒకేలాగ చూసు కరు ణామూర్తి అని విన్నాడు . ఆ బు ద్ధుడే తనకు దిక్కు! అను కొంటూ 'బు ద్ధం శరణం గచ్ఛామి !' అని తనలో అను కుంటు న్నట్లు గా పిలిచాడు !

''అంగు ళివూ లీ! నేనే ఆ బు ద్ధుణ్ణి! నీ కోసమే వచ్చాను . అందు కే, నీకు భిక్షాపాత్రను అందించాను . గత జీవితాన్ని వు రిచిపో! బౌద్ధ భిక్షువుగా నా శిష్యుడు గా నాతో రా! పద పోదాం!'' అన్నాడు బు ద్ధుడు .

''బు ద్ధభగవాను డా!'' అంటూ అంగు ళి వూ లి బు ద్ధుడి పాదాలపైబడి, ''నేనొక్కడినే బాగు చూ సు కోవడం సరికాదు , నా అను చరు లందరూ నీ శిష్యులు -భిక్షువులు !'' అంటూ అంగు ళివూ లి తన వారినందరినీ పిలిచి, తనలాగే అందరినీ అను గ్రహించవలసిందని బు ద్ధుణ్ణి వేడు కున్నాడు .

అంగు ళివూ లి, అతని అను చరు లు పిలు వురు బౌద్ధభిక్షువులై బుద్ధుని వెంట వెళ్ళారు.

బుద్ధుని ఉపదేశాలను విని ఎందరెందరో అధర్మపరు లు , దు ర్మార్గులు తవు గతాన్ని ఏవగించు కుని పశ్చాత్తాపంతో బు ద్ధుని శిష్యులై భిక్షువులై సంఘసేవకు అంకితమై, శేషజీవి తాల్ని సఫలం చేసు కున్నారు .





రాజుగారి బావమరిది


ఒకానొకప్పుడు మహేంద్రుడనే రాజు భారత దేశం అంతా జయించి చక్రవర్తి అయ్యాడు. మహేంద్రుడికి ఓడిన రాజులందరూ అతనికి సామంతులై అతని నిర్ణయాలను బట్టి పరిపాలించసాగారు.

సామ్రాజ్యం స్థాపించటానికి ఎన్నో యుద్ధాలు చేసినప్పటికీ మహేంద్రుడు ప్రజాకంటకుడు కాడు. పైగా, ప్రజాక్షేమం గురించి ఆయన చాలా శ్రద్ధగా ఆలోచించేవాడు; అందుకొరకు అనేక ప్రణాళికలు వేసి, సామ్రాజ్యమంతటా అమలు జరిపించేవాడు. అందుచేత మహేంద్రుడి సామ్రాజ్యంలో అన్ని దేశాలూ సుభిక్షంగా ఉండేవి. ఒక్క కోసలదేశం మటుకు ఈ విషయంలో వేరుగా ఉంటూ వచ్చింది.

తన ప్రణాళికలు అన్ని ప్రాంతాలలోనూ మంచి ఫలితాలను ఇస్తున్నప్పుడు ఒక్క కోసలలో అవి ఎందుకు నిరుపయోగం అవుతున్నాయో మహేంద్రుడికి అంతుబట్టలేదు. ఈ విషయమై ఎంత సమాచారం సేకరించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. చక్రవర్తికి రాజపురోహితుడుండేవాడు. ఆయనకు దగ్గర బంధువు గుణనిధి అనే అమాయకుడు ఒకడు ఉండేవాడు. గుణనిధి సంభాషణ అందరికీ నవ్వు పుట్టించేదిగా ఉండేది. మహేంద్ర చక్రవర్తి కూడా తన మనసుకు విశ్రాంతి కావలసినప్పుడు గుణనిధిని పిలిపించి, అతన్ని వాగించి, అతని అమాయకపు సంభాషణ విని ఆనందించేవాడు.

గుణనిధికి దైవభక్తి హెచ్చు. భారతదేశంలో ఉండే అందరు దేవుళ్ళ దర్శనమూ చేసుకుని, పుణ్యం సంపాదించాలని అతని ఆశ. కోసల దేశంలో ఊరికొక దేవత ఉన్నదనీ, గుడి లేని గ్రామం లేదనీ, చివరకు కీకారణ్య ప్రాంతాలలో కూడా అతి ప్రాచీన పవిత్ర దేవాలయాలు ఉన్నాయనీ విని గుణనిధి ఆ దేశంలో యాత్రలు చేయాలని బయలుదేరాడు.

గుణనిధి ప్రయాణం సుఖంగానూ, శీఘ్రంగానూ సాగగలందులకు రాజపురోహితుడు



అతనికి ఒక రథాన్నీ, సారథినీ ఏర్పాటు చేశారు. కోసల సరిహద్దులో ప్రవేశిస్తూనే గుణనిధి రామపుల అనే గ్రామం చేరాడు. అక్కడ ఈశ్వరుడు నటరాజు రూపంలో వెలిశాడుట. ప్రజలు నటరాజుకు ఒక అందమైన దేవాలయం నిర్మించారు. గుణనిధి ఆ ఆలయాన్ని చూడగానే పులకించి, మందిరం లోపల దేవుని మూర్తిని చూసి పరవశించి పోయి, "హరహర మహాదేవా!" అంటూ గట్టిగా అరిచాడు.

మరుక్షణమే ఇద్దరు భటులు ఎక్కడి నుంచో ఊడిపడి, అతన్ని పట్టుకున్నారు.

గుణనిధి ఆశ్చర్యపోయి, "ఇదేమిటి?" అని అడిగాడు.

"గర్భగుడిలో శబ్దం చెయ్యటం నేరం. గ్రామాధికారి దగ్గిరికి వెళదాం పద," అన్నారు భటులు.

తనకు ఆ సంగతి తెలియదనీ, మొదటి తప్పుగా ఎంచి వదలి పెట్టమనీ గుణనిధి ఎంతో వేడుకున్నాడు. కాని భటులు అతడి మాటలేమీ వినిపించుకోక, గ్రామాధికారి వద్దకు రమ్మని తొందర పెట్టారు. విధిలేక, గుణనిధి వాళ్ళ వెంట పోవటానికి సిద్ధపడ్డాడు.

దేవాలయంలోనే ఉండి ఇదంతా చూస్తున్న ఒక యువకుడు నెమ్మదిగా గుణనిధిని సమీపించి, "ఎందుకయ్యా, వీళ్ళతో గొడవ? ఇద్దరికీ చెరొక రూకా పారేస్తే, నీకే బాధా ఉండదు," అని రహస్యంగా చెవిలో చెప్పి పక్కకు తప్పుకున్నాడు.

వెంటనే గుణనిధి ఆ భటులకు చెరి ఒక వెండి రూకా ఇచ్చుకున్నాడు. వాళ్ళు వెళ్ళిపోయారు. తరవాత గుణనిధి ఆ యువకుడికి తన కృతజ్ఞత చెప్పుకుని, "గర్భగుడిలో దేవుడి పేరు ఉచ్చరించటం నేరమెలా అయిందీ?" అని అడిగాడు.

ఆ యువకుడు నవ్వి, "ఈ దేశంలో ఇది తప్పు, ఇది ఒప్పు అని నియమం ఏమీ లేదు. ఎప్పుడు ఏది నేరం అవుతుందో, ఈ ఊరి వాళ్ళం మాకే తెలియదు. మాకు తెలిసినది ఏమిటంటే, రాజభటులు మామీద నేరం ఆరోపించి పట్టుకున్నప్పుడు వాళ్ళకు లంచం ఇచ్చి వదిలించుకోవటం. గ్రామాధికారి దాకా పోతే, అతడికి ఇంకా పెద్ద లంచం ఇచ్చుకోవలసి వస్తుంది," అన్నాడు.

గుణనిధి తెల్లబోయి, "గ్రామాధికారి కూడా లంచం పుచ్చుకుంటాడా? అలాటప్పుడు మీ రాజుగారికి ఫిర్యాదు చేసుకోవచ్చునే?" అన్నాడు.

"ఏవి ఫిర్యాదు చేస్తాం? ఆయన రాజు గారి బావమరిది!" అన్నాడు ఆ యువకుడు.


గుణనిధి తాను రాజపురోహితుడి బంధువునని చెప్పిన మీదట ఆ యువకుడు, "మీరు ఈ సంగతి గ్రామాధికారికి చెప్పుకుంటే, ఇక మీదట మీకు ఏ ఇబ్బందీ ఉండదు," అని చెప్పాడు.

గుణనిధి అలాగే చేశాడు. అతనికి ఆ గ్రామంలో మరి ఎలాటి ఇబ్బందీ కలగలేదు. అంతా సుఖంగా జరిగిపోయింది. మిగతా గ్రామాలలో కూడా అతను అలాగే చేసి తన తీర్థయాత్రలు నిర్విఘ్నంగా కొనసాగించుకున్నాడు. అయితే తాను చూసిన ప్రతి గ్రామంలోనూ, రామపురిలో లాగే, రాజభటులు ప్రజలను అయిన దానికీ, కాని దానికీ భయపెట్టుతూ ఉండటమూ, లంచాలు మెక్కుకుంటూ ఉండటమూ, అందులో కొంత భాగం తమ పైఅధికారులకు వాటా పెట్టుతూ ఉండటమూ కనబడింది. ఆ అధికారుల మీద ఫిర్యాదు చెయ్యటమంటే ప్రజలకు భయం. ఎందుకంటే, వాళ్ళు అందరూ రాజుగారి బావమరుదులే!

ప్రతి ఊళ్ళోనూ జనం, "మా గ్రామాధికారి రాజుగారి బావమరిది అయిపోయాడు! మేమేం చెయ్యగలం?" అనటం గుణనిధి విన్నాడు.

గుణనిధి తీర్థయాత్రలు ముగించుకుని వచ్చినట్టు తెలిసి, మహామంత్రి అతన్ని పిలిపించి, యాత్రావిశేషాలు అడిగాడు.

గుణనిధి చూసిన విశేషాలన్నీ చెప్పి, "రసికత్వంలో ఆ కృష్ణుడి తరవాత ఈ కోసలరాజునే చెప్పుకోవాలి. ఆయనకు ఎంత



మంది బావమరుదులు ఉన్నారో చెప్పలేం!" అన్నాడు.

మహామంత్రి నవ్వాపుకుంటూ, "లెక్క పెట్టలేకపోయావా?" అన్నాడు.

"ఎలా లెక్కపెట్టేది, ప్రభూ? ప్రతి గ్రామాధికారీ రాజుగారి బావమరిదే. రాజ్యానికి సంబంధించిన వ్యవహారాలు చూసేవారంతా రాజుగారి బావమరుదులే," అన్నాడు గుణనిధి.

ఈసారి మహామంత్రికి నవ్వు రాలేదు. ఆయన గుణనిధిని ప్రశ్నించి, అతను తనకు చెప్పిన మాట కోసలప్రజల నోట విన్నదేనని స్పష్టం చేసుకున్నాడు. ఆయనకు ఇందులో ఏదో రహస్యం ఉంటుందని తోచింది. మహామంత్రికి తెలిసినంత వరకు కోసలరాజుకు ఇద్దరే భార్యలు. వారిలో ఒకతె మహామంత్రి సొంతచెల్లెలు. మరి, కోసలరాజు వ్యవహారాలన్నీ అతని బావమరుదులు ఎలా నిర్వహిస్తు

న్నారు? కోసలరాజు రెండో భార్యకు ఇన్ని వేలమంది సోదరులుండటం అసంభవం.

గుణనిధి సిరాజుసీ, మహాసుర్తు ఆలోచనలో పడ్డాడు. తాను తయారు చేసిన ప్రణాళికలు చాలా యోగ్యమయినవి అని సంతోషించాడేగాని, వాటిని అమలు జరిపే యోగ్యులను గురించి తాను ఆలోచించలేదు. తన ప్రణాళికలు ఒక్క కోసలలో మాత్రమే సత్ఫలితాలు ఇవ్వకపోవటానికి అధికారులలో ఏదో లోపం ఉండటమే కావచ్చునని ఇప్పుడాయనకు తోచింది. వెంటనే నమ్మకస్థులైన ఇద్దరు చారులను ఆయన కోసలదేశానికి పంపాడు. వాళ్ళు చక్రవర్తికి కావలసిన సమాచారం సేకరించారు.

గుణనిధి చెప్పినట్టుగానే, కోసలరాజ్యంలో ప్రజాపీడన విచ్చలవిడిగా సాగుతున్నది. అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అందుకు కారణం అధికారుల నియామకం అర్హతలను బట్టి జరగకపోవటం. ఉదాహరణకు, కోసల రాజ్యంలో సైన్యాధిపతిగా ఉన్న శూరసేంహుడు అనేవాడు ఎన్నడూ కత్తిపట్టి ఎరగడు. అతని పరాక్రమమంతా అతని నాలుకలోనే ఉన్నది. అతను రాజుగారి బావమరిది! అందుకే కోసలదేశంలో అర్హత లేకుండా, ఇతర కారణాల వల్ల అధికారి అయిన ప్రతి ఒక్కడికీ 'రాజుగారి బావమరిది' అన్న మాట వాడుకలోకి వచ్చింది.

ఇదంతా విన్న మహాసురుడికి కనువిప్పు కలిగింది. కోసలరాజు తనకు బావమరిది కావటం చేతనే కదా ఇంతకాలమూ కోసల దేశంలో తన ప్రణాళికలు విఫలం కావటానికి సరి అయిన కారణం విచారించక, కోసల రాజు చెప్పిన సాకులు నమ్మి ఊరుకున్నాడు? ఇలాటి దృష్టి నమ్మకం ప్రజలకు ఎంత హాని చేస్తున్నదో ఇప్పుడు స్పష్టమయింది.

మహాసురుడు తగిన చర్యలు తీసుకుని, కోసలలో అనర్హులైన అధికారులనందరినీ పదవుల నుంచి తొలగించేశాడు. కొద్ది సంవత్సరాల్లో కోసలదేశం సుభిక్షమయింది. తరవాత ఆయన ఆ దేశంలో సంచారం చేసినప్పుడు గ్రామాలలో ప్రజలు, ''మా గ్రామాధికారి రాజుగారి బావమరిది కాడులెండి! అందుకే అందరమూ చల్లగా ఉన్నాం,'' అన్నారు.



29

ఆర్య

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

వీరసింహుడితో జరిగిన భీకర ఖడ్గయుద్ధంలో వసంతుడు వీరసింహుడి ఖడ్గాన్ని ఎగరగొట్టాడు. వసంతుడు అతన్ని ఖడ్గంతో పొడిచి చంపబోగా, జయానందముని దూరం నుంచి వారించాడు. వీరసింహుడు అక్కడి నుంచి తప్పించుకోవడానికి వెనక్కు అడుగులు వేస్తూ వెళ్ళి వెనకనున్న అగాధంలోకి పడిపోయాడు.






చిత్రాలు:
గాంధి అయ్య








జయానంద ముని, ఆర్య ఆలయం దగ్గరికి వెళ్ళారు.




ఆర్య, కూర్చుని ధ్యాన నిమగ్నుడయ్యాడు.







రేపు నువ్వు ఆర్యతో కలిసి రాజభవనానికి రావాలి. ఆశ్రమం నుంచే బయలుదేరవచ్చు.
మహాభాగ్యంగా భావిస్తున్నాను, గురువర్యా.


మీ నాన్న, ఆర్య తండ్రి గొప్ప స్నేహితులు. మహారాజు అయిన్నెప్పుడూ ఒక సామంతుగా చూడలేదు.
ఆర్య వస్తున్నారు!


రేపు సుకన్యను నీ వెంట రాజభవనానికి రమ్మని చెప్పాను.
చాలా ఆనందంగా వుంది. దీన్ని చాలా గొప్పగా భావిస్తున్నాను గురువర్యా!


సుకన్య అక్కడి నుంచి బయలుదేరింది.
రేపు తెల్లవారేసరికి ఆశ్రమానికి చేరుకుంటాను.


జయానందముని, ఆర్య ఆశ్రమానికి తిరిగివచ్చారు.
నువ్వు బయలుదేరే ముందు, మీ మాతాపితల సమాధులవద్దకు వెళ్ళి నమస్కరించి, వారి ఆశీస్సులు పొందాలి.
చిత్తం, గురుదేవా!


వసంతుడు, సామంతరాజు సుఖదేవుడి దగ్గరికి వెళ్ళాడు.
అంటే, వీరసింహుడికి తగిన శిక్ష పడిందన్న మాట! అతడివల్ల బాధలు అనుభవించినవారికి ఇకపై న్యాయం జరుగుతుంది.
శాంతిదేవ మహారాజు కుమారుడే, తమ పాలకుడు కావడం చూసి ప్రజలు సంతోషించగలరు.


గురువర్యులు ఆదేశించిన ప్రకారం, నేను రాజభవనానికి వెళ్ళి, యువరాజుకు స్వాగతం పలకడానికి తగిన ఏర్పాట్లు చేస్తాను. మానవేంద్రులవారు ఇప్పటికే శాంతిపురిలో ఉన్నారన్నావు కదా?
ఆయన మిమ్మల్ని రాజభవనంలో కలుసుకోగలరు. నేను అమృతపురికి వెళ్ళి రాజుగారిని, శాంతిపురికి తీసుకువస్తాను. మనవణ్ణి చూడడానికి ఆయన పరమోత్సాహంతో ఉంటారు.

వసంతుడు మానవేంద్రుణ్ణి కలుసుకుని జరిగిన సంగతులు చెప్పాడు.




సామంతరాజు సుఖదేవుడు రాజధానికి బయలుదేరాడు.






సైనికులు రాజభవనాన్ని చుట్టుముట్టారు.





అంగరక్షకులు కీలకమైన నిర్ణీత స్థలాలలో నిలబడ్డారు.


సుఖదేవుడు భవనంలోపలికి ప్రవేశించాడు.


భవనం చుట్టూ గట్టి భద్రతా ఏర్పాట్లు జరిగాయి.


కాపలా భటుల నాయకుడు, సుఖదేవుడికి ఆదరంతో స్వాగతం పలికాడు.
అయ్యా, సేనాధిపతితో కలిసి రాత్రనగా వెళ్ళిన రాజు ఇంకా తిరిగి రాలేదు.
వాళ్ళందరూ మరణించారు. మీకు కొత్త రాజుగారు రానున్నారు!
కొత్తరాజుగారా! ఎవరాయన?
శాంతిదేవ మహారాజుగారి కుమారుడు యువరాజు ఆర్య! ఆయనకు స్వాగతం పలకడానికి ఆయత్తం కండి.


సుఖదేవుడు సభామంటపానికి వెళ్ళి, పట్టాభిషేక మహోత్సవానికి కావలసిన ఆసనాల ఏర్పాట్లను పర్యవేక్షించసాగాడు.
-(ఇంకావుంది)

మన దేశపు సాంస్కృతిక ఉత్సవాలు :

కోణార్క్ నృత్యోత్సవం



నిజమైన దేవాలయ నేపథ్యంలో బహిరంగ వేదికపై వారం రోజుల పాటు సాగే నృత్యోత్సవాలను ఊహించుకుంటేనే ఎంతో హృద్యంగా ఉంటుంది. ఏటా డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి వారం రోజుల పాటు కోణార్క్ దేవాలయ ప్రాంగణం - శ్రవణానందకరమైన సంగీతానికి అనుగుణంగా సాగే నయనానందకరమైన నృత్య ప్రదర్శనలతో అలరారుతుంది. నాట్యం, సంగీతం రెండింటికీ ప్రాముఖ్యతనిచ్చే విధంగా ఒరిస్సాలోని దేవాలయాలలో విడివిడిగా 'నటన మందిరాలు' నిర్మించబడి ఉన్నాయి. నటన మందిరాలు వివిధ భంగిమల నృత్య, సంగీత కళాకారుల శిల్పాలతో అలంకరించబడి ఉండడం, కళల అభివృద్ధికి దేవాలయాలు పోషించిన ప్రముఖ పాత్రకు నిదర్శనంగా భాసిస్తున్నది. ఒకప్పుడు నృత్యం పూజావిధానంలో అంతర్భాగంగా ఉండేది. అందుకే నాటి పాలకులు, ధర్మకర్తలు ఆలయ నిర్వహణకు అర్చకులూ, వాద్యకారులూ మొదలైన ఆలయ సిబ్బందితో పాటు నృత్యకారులను కూడా నియమించి పోషించేవారు.

ఆ పురాతన సంప్రదాయాన్ని పునరుద్ధరించే ప్రయత్నంగా నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన కోణార్క్ నృత్యోత్సవాలలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొంటారు. బహిరంగ 'నటన మందిరాల'లో వీనుల విందు చేసే సంగీతంతో, నేత్రానందం కలిగించే అద్భుతమైన నృత్య ప్రదర్శనలిచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తారు.

కోణార్క్ నృత్యోత్సవం కేవలం నాట్యం, సంగీతాలకు మాత్రమే పరిమితం కాదు. హస్త కళలను తిలకించడంతో పాటు, నోరూరించే ప్రత్యేకమైన ఒరియా వంటకాలను కూడా రుచిచూడవచ్చు. ఈ ఉత్సవాన్ని ఒరిస్సా పర్యాటకశాఖ నిర్వహిస్తున్నది.

ప్రకృతి వైపరీత్యాలను అరికట్టే పచ్చటి చెట్లు

గత డిసెంబర్‌లో విరుచుకుపడ్డ సునామీ; ఈ సంవత్సరం మనదేశంలోని పలుప్రాంతాలను ముంచెత్తిన అకాల వర్షాలు, వరదలు; ఇటీవల అమెరికాను గడగడ వణికించిన కత్రినా పెనుతుఫాను మొదలైన ప్రకృతి వైపరీత్యాలు మానవ జాతిని పరోక్షంగా హెచ్చరిస్తున్నాయి. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి గల కారణాలను గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతిరంగంలోనూ అభివృద్ధి సాధించడానికి మనిషి నిరంతర ప్రయత్నం సాగిస్తున్నాడు. అలా చేసే ప్రయత్నంలో ప్రకృతి పట్ల సామరస్య ధోరణి,సానుకూలవైఖరి కనబరచకుండా ప్రతికూల వైఖరిని ప్రదర్శించడమే వరుసగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలకు ప్రధానకారణం.

గత వంద సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా వాయుమండల ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతున్నది. మరీ గత పదేళ్ళుగా ఉష్ణోగ్రత త్వరితగతిలో ఎక్కువవుతున్నది. ఇలా వాయుమండలంలో ఎక్కువవుతూన్న ఉష్ణోగ్రతే-సునామీ, తుఫాను, అకాల వర్షాలు, వరదలు మొదలైన ప్రకృతి బీభత్సాలకు కారణంగా ఉంటున్నది.

మనం నివసిస్తున్న భూమి పైకార్బన లేదా కర్బనం అనే రసాయనిక పదార్థం నిండి ఉంది. చెట్టు చేమలు, జంతువులు, పక్షులు, క్రిమి కీటకాలు, మనుషులు ఇలా అన్ని జీవరాశుల శరీరాలలోనూ కర్బనం ఉంది. ఈ కర్బనం వాయుమండలంలోని ఆక్సిజన అంటే ప్రాణవాయువుతో కలిసి మండే స్వభావం కలది. భూగర్భంలో నిక్షిప్తమై ఉన్న బొగ్గు, పెట్రోలియం, సహజ వాయువు మొదలైన సకల ఇంధనాలలోనూ కర్బనం ఉంటుంది.

కర్బనం మండేప్పుడు కార్బన్ డైయాక్సైడ్ (CO_2) అనే బొగ్గుపులుసు వాయువు వెలువడుతుంది. ఇది గాలిలో కలుస్తుంది. భూమి మీది చెట్టు చేమలు ఈ బొగ్గుపులుసు వాయువును పీల్చుకుని-దానిని కర్బనం, బొగ్గుపులుసు వాయువుగా విడదీసి సూర్య రశ్మి సాయంతో కర్బనం నుంచి తమ ఆహారం తయారు చేసుకుంటాయి. దీనినే కిరణ జన్య సంయోగక్రియ అంటారు. మొక్కలు, చెట్లు తయారు చేసుకున్న ఆహారం వాటి ఆకులు, పువ్వులు, కాయలు, పళ్ళు, వేళ్ళు మొదలైన భాగాలలో నిలువ ఉంటాయి. వీటిని జంతుజాలం, మనుషులు తినడం ద్వారా జంతువుల, మనుషుల శరీరాలలోకి కర్బనం చేరుకుంటుంది. జంతువులు మరణించి అవి మట్టిలో కలిసిపోయినప్పుడూ, మానవ దేహాలు దహించబడేప్పుడూ బొగ్గుపులుసు వాయువు వెలువడుతుంది. ఇందులో అధికభాగం భూగర్భంలోని ఇతర ధాతువులతో కలిసి కర్బన మిశ్రమంగా తయారవుతుంది. దానిని తవ్వి వెలికి తీసి ఇనుము, అల్యూమినియం లాంటి లోహాలుగా కరిగించేప్పుడు కర్బనం మండి బొగ్గుపులుసు వాయువు వెలువడి గాలిలో కలుస్తుంది. బొగ్గు, పెట్రోలియం మొదలైన ఇంధనాలు మండేప్పుడు కూడా బొగ్గుపులుసు వాయువు వెలువడి గాలిలో కలుస్తుంది.

ఇలా కర్బనం బొగ్గుపులుసు వాయువుగానూ, మళ్ళీ బొగ్గుపులుసు వాయువు కర్బనంగానూ మారుతూ ఉంటుంది. చక్రభ్రమణంలా ప్రకృతి సిద్ధంగా సాగే ఈ మార్పును 'కార్బన సైకిల్' అని అంటారు.

పగటిపూట సూర్యరశ్మి భూమి మీద పడేటప్పుడు భూమి త్వరితగతిలో వేడెక్కుతుంది. రాత్రిపూట చెట్లు చేమలు ప్రాణ వాయువు మాత్రం గ్రహించి, బొగ్గుపులుసు వాయువును వెలువరిస్తాయి. రాత్రి వేళ ఆకాశం చల్లబడుతుంది. పగటిపూట వేడెక్కిన భూమి నుంచి వేడి ఆకాశంకేసి పయనిస్తుంది. అయితే, అప్పుడు గాలిలో బొగ్గుపులుసు వాయువు మోతాదుగా ఎక్కువగా ఉన్నా, ఆ వేడిని తిన్నగా పైకి వెళ్ళనీయకుండా అడ్డుకుంటుంది. బొగ్గుపులుసు వాయువు మరీ ఎక్కువ పరిమాణంలో ఉన్నట్టయితే, భూమి మీది వేడిని పైకి వెళ్ళనీయకుండా బలంగా అడ్డుకుంటుంది. దాంతో వాయుమండలం ఎల్లప్పుడూ వేడిగానే ఉండిపోతుంది. ఇలా-పగలూ, రాత్రీ వేడిగానే కొనసాగడం వల్ల వాతావరణ సమతౌల్యం దెబ్బతింటుంది. పర్యవసానంగా మంచుకొండలు కరగడం, వెల్లువలు, వర్షాలు, వరదలు, తుఫానులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయి.


భూమండలంలోని మొత్తం కర్బనం-బొగ్గుపులుసు వాయువు సరైన నిష్పత్తిలో ఉండాలి. అయితే, ఇటీవలి కాలంలో బొగ్గుపులుసు వాయువు మోతాదు వాతావరణంలో క్రమంగా ఎక్కువవుతున్నది. ఎందుకో తెలుసా?

అభివృద్ధి పథంలో అమితవేగంతో ప్రయోగమించాలని కాంక్షిస్తున్న మనుషులు అసంఖ్యాకంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నారు. వాటిని నడపడానికి భూగర్భంలోని బొగ్గు, పెట్రోలియం మొదలైన ఇంధనాలను వెలికితీసి మండిస్తున్నారు. మితిమించిన బొగ్గుపులుసు వాయువును పుట్టిస్తున్నారు.

ప్రపంచం మొత్తం మీద ఈనాడు యేటా 360 కోట్ల టన్నుల పెట్రోలియం, 200 కోట్ల టన్నుల పెట్రోలియంకు సమమైన సహజ వాయువులు, 240 కోట్ల టన్నుల పెట్రోలియంకు సమమైన నేల బొగ్గు దహింపబడుతున్నది. పర్యవసానంగా రోజురోజుకూ భూమండలంలోని కర్బనం తరిగిపోతూ, బొగ్గుపులుసు వాయువు పరిమాణం పెరిగిపోతున్నది.

కర్బనాన్ని బొగ్గుపులుసు వాయువుగా మార్చడానికి తెలిసిన మనుషులకు బొగ్గుపులుసు వాయువును కర్బనంగా మార్చడానికి తెలియడంలేదు. మనుషులు చేయలేని ఆ మహత్కార్యాన్ని చేయగలిగినవి పచ్చటి చెట్లు. పచ్చటి చెట్లు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలను అరికట్టగలవు. అందువల్ల మనం చేయవలసిందల్లా ఒక్కటే. అదే వనసంపదను పెంచడం; అందుకు మొక్కలను నాటడం!

– లీనా మెహెండలే, సంయుక్త కార్యదర్శి (పి.సి.ఆర్.ఏ)




ఫోటో వ్యాఖ్యల పోటీ





KALANIKETAN BALU

ఈ ఫొటోలకు ఒక్క
మాటలోగాని,
చిన్నవాక్యంలోగాని
వ్యాఖ్యలు
రాయగలరా? రెండు
వ్యాఖ్యలకూ
సంబంధం
ఉండాలి.



KALANIKETAN BALU

వ్యాఖ్యలను కాంపీటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు జనవరి 2006 సంచికలో ప్రచురిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.
ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600097.

అభినందనలు

సెప్టెంబర్ నెల పోటీ ఫలితాలు

బి. ఆర్. పూర్తిశర్మ
20-342-32,
వెంకప్ప తోట
చిలకలపూడి - 521 002
కృష్ణా జిల్లా (ఆం. ప్ర)





మొదటి ఫొటో : బేరసారాలు లేవండీ!
రెండవ ఫొటో : తరతరాల తోటండీ!!



అక్టోబర్ నెల చందమామలో ఢిల్లీ ఎర్రకోట గురించి రాస్తూ, పొరబాటున ఆగ్రాకోట చిత్రం ప్రచురించడం జరిగింది. పక్కన ఉన్నది ఎర్రకోట చిత్రం. ఈ పొరబాటుకు విచారిస్తున్నాం. -సం.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

CHANDAMAMA (TELUGU) NOVEMBER 2005
REGD NO. TN/PMG(CCR)-599/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO. 1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO.373/03-05 FOREIGH - WPP NO.374/03-05